నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30°
కనిష్ఠం 16°

మెదక్

బుధవారం 3, జనవరి 2018 ntnews.com పేజీలు 16

కలెక్టర్ భారతి బదిలీ

- జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా నియామకం
- జిల్లా అభివృద్ధిపై చెరగని ముద్ర
- ఇన్‌చార్జి కలెక్టర్‌గా మాణిక్కరాజ్ కణ్ణన్

3

కలెక్టర్ భారతి హోళికేరి బదిలీ అయ్యారు. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది. సంగారెడ్డి కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లా తొలి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భారతి.. జిల్లా అభివృద్ధిపై చెరగని ముద్ర వేశారు. పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతోపాటు ఓడీఎఫ్ జిల్లాగా చేయడంలో ఆమె విశేష కృషి చేశారు.



అడ్డేలేని అక్రమ దందా



ఇసుకంబు తైలం తీయొచ్చు.. ఇది పాతమాట. ఇసుకను తవ్వుకొని జేబులు నింపుకోవచ్చు.. ఇది నేటినిజం. భవన నిర్మాణంలో అతిముఖ్యమైన ఇసుకను అక్రమార్కులు కొందరు దర్జాగా తవ్వుకొని విక్రయిస్తున్నారు. ఇసుకను తవ్వాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ఇవేమీ పట్టించుకోకుండా కొందరు ఇష్టారాజ్యంగా రాత్రిపూట తవ్వి ఎగుమతి చేస్తున్నారు. వాగులు, చెరువులు, అటవీ ప్రాంతాల్లో అడ్డగోలుగా తవ్వకాలు చేస్తుండడంతో పెద్ద పెద్ద గోతులు ఏర్పడుతున్నాయి. ప్రధానంగా చిన్నశంకరంపేట, శివ్వంపేట, మెదక్ మండలాల్లో ఇసుక అక్రమ రవాణా హద్దు మీరుతున్నది. వాగుల నుంచి ట్రాక్టర్ల సాయంతో తరలించి ఊరు చివరన డంపు చేసి విక్రయిస్తున్నారు. మరికొన్ని చోట్ల మట్టి నుంచి ఇసుక తీసి తరలిస్తుండడంతో నిర్మాణాల నాణ్యత ప్రశ్నార్థకంగా మారుతున్నది. నాలుగురోజుల క్రితం శివ్వంపేట మండలం గుండ్లపల్లి వాగులో ఇసుక తవ్వకాలను అడ్డుకున్న వీఆర్ఏలపై వ్యాపారులు దాడి చేయడం పరిస్థితికి పరాకాష్ట. ఇసుక తవ్వకాలు, తరలింపుపై రెవెన్యూ, పోలీసు అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ అడ్డగోలు తవ్వకాలతో ఆయా గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. అధిక సామర్థ్యంతో ట్రాక్టర్లు, టిప్పర్లలో ఇసుకను తరలిస్తుండడంతో రహదారులు చెడిపోతున్నాయని ఆయా గ్రామాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- చిన్నశంకరంపేట/ శివ్వంపేట/మెదక్ రూరల్

- జోరుగా ఇసుక అక్రమ రవాణా
- మూడు టిప్పర్లు.. ఆరు ట్రాక్టర్లతో దర్జాగా వ్యాపారం
- ప్రభుత్వం నుంచి అనుమతులు సున్నా
- జేబులు నింపుకుంటున్న అక్రమార్కులు
- రాత్రిళ్లు గుట్టుచప్పుడు కాకుండా తరలింపు
- ఫిర్యాదు చేసినా స్పందించని రెవెన్యూ, పోలీసు అధికారులు
- కొన్నిచోట్ల అడ్డుకుంటున్న వీఆర్ఏలపై వ్యాపారుల దాడులు
- వాల్టా చట్టానికి పకడ్బందీగా తూట్లు
- ఇసుక తరలింపుతో చెడిపోతున్న రోడ్లు

9



చిన్నశంకరంపేట మండలం చందంపేట శివారులో జీపీ బోరుబావి చుట్టూ ఇసుకను తీసిన దృశ్యం

'కొత్త' సందడి

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు మంగళవారం వేర్వేరుగా ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ భారతి హోళికేరిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతుల సమక్షంలో కలెక్టర్ కేకు కోశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి జిల్లాను అగ్రభాగాన నిలుపాలని ఆమె అధికారులకు సూచించారు. – మెదక్, నమస్తే తెలంగాణ



16



మనోళ్లు మస్తు తాగిండ్రు

- న్యూఇయర్ వేడుకలకు రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు
- కిటకిటలాడిన వైన్స్‌లు, బార్లు
- డిసెంబర్ చివరి నాలుగురోజుల్లోనే రూ.11 కోట్ల విక్రయాలు
- గతేడాదితో పోల్చితే అదనంగా కోటి రూపాయల ఆదాయం

2

కొత్త సంవత్సరం వేడుకలకు మనోళ్లు మస్తు ఎంజాయ్ చేశారు. 2017 డిసెంబర్ 28 నుంచి 31 వరకు నాలుగురోజుల్లో రూ.11 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. గతేడాదితో పోల్చితే ప్రభుత్వానికి అదనంగా కోటిరూపాయల ఆదాయం సమకూరింది. ఒక్క డిసెంబర్ 31 నాడే జిల్లావ్యాప్తంగా కోటి రూపాయల మద్యాన్ని గుటుక్కుమనిపించారు. మద్యం ధరలు స్వల్పంగా పెరిగినా అమ్మకాలపై ప్రభావం కనిపించలేదు. – కొల్చారం

క్యాలెండర్ ఆవిష్కరించిన ఉపసభాపతి



వెల్దుర్తి : టీపీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డిలు ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఉపసభాపతి నివాసంలో మంగళవారం 2018వ సంవత్సర క్యాలెండర్‌తోపాటు సంఘం డైరీని ఆవిష్కరించినట్లు ఆ సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లకాటి శ్రీరాములు తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లచ్చిరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు సంజీవయ్య, నాయకులు కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మురళీధర్, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, హైదర్ హుస్సేన్, గోపాల్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

పట్టు రైతుల సంక్షేమ సంఘం క్యాలెండర్



మెదక్, నమస్తే తెలంగాణ : తెలంగాణ రాష్ట్ర పట్టు రైతుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం హై దరాబాద్‌లోని డిప్యూటీ స్పీకర్ స్వగృహంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టు రైతులసంక్షేమ సంఘం రా ష్ట్ర అధ్యక్షు డు రాజిరెడ్డి పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



మెదక్ మున్సిపాలిటీ : టీఎస్‌యూటీఎఫ్ నూ తన సంవత్స క్యాలెండర్‌ను మంగళవారం కలెక్టర్ భారతి హోళికేరి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్‌జి ల్లా ప్రధాన కార్యద ర్శి కె.పద్మారావు, మెదక్, హవేళి ఘణపూర్ అధ్యక్ష, కార్యదర్శులు పోచయ్య, మునేశ్, శీతల్‌సింగ్, భూషణం, జిల్లా కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, వెంకటేశం, ఏసయ్య, శేఖర్, బీమ్లా తదితరులు పాల్గొన్నారు

ట్రెక్కింగ్ క్యాంపునకు విద్యార్థుల ఎంపిక



ట్రెక్కింగ్ క్యాంప్‌కు ఎంపికైన విద్యార్థులు

మెదక్, నమస్తే తెలంగాణ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్స్ నవీన్‌కుమార్, నర్సాగౌడ్, షానవాజ్ మతిన్‌లు అఖిల భారత స్థాయి ట్రెక్కింగ్ క్యాంప్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహం మంగళవారం విలేకరులకు తెలిపారు. జనవరి 3 నుంచి 14 వరకు అస్సాం రాష్ట్రంలోని డిబ్రూగర్ పట్టణంలోని పర్వతాలు, గుట్టలను ఆధిరోహించే ట్రెక్కింగ్ క్యాంప్‌లో వీరు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా వీరిని ప్రిన్సిపాల్‌తో పాటు ఎన్‌సీసీ అధికారి మనోజ్‌కుమార్, అధ్యాపకులు గణపతి తదితరులు అభినందించారు.

నేడు అధికారుతో డిప్యూటీ స్పీకర్ సమీక్ష

మెదక్, నమస్తే తెలంగాణ : నేడు మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొంటారని డిప్యూటీ స్పీకర్ కార్యాలయ పీఆర్‌వో జీవన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు క్యాంపు కార్యాలయం చేరుకుంటారు. 11గంటలకు మున్సిపల్ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో పాల్గొన్న అనంతరం 12 గంటలకు ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

మనోళ్లు మస్తు తాగిండ్రు...

కొల్చారం: న్యూ ఇయర్ వేడుకను జిల్లా వాసులు ఎంజాయ్ చేశారు. మద్యప్రియులను అరికట్టేందుకు పోలీసుశాఖ పకడ్బందీ చర్యలు చేపట్టినా... ధరలు పెంచినా మద్యం ప్రియులు తెగ తాగేశారు. మెదక్, సంగారెడ్డి జిల్లాలకు కొల్చారం మండలంలోని చిన్నాఘన్‌పూర్ ఐఎంఎల్ డిపో నుంచి మద్యం సరఫరా అవుతుంది. ప్రతి నెల సుమారు నలభై కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరుగుతాయి. డిసెంబర్‌లో రూ.49 కోట్ల 70 లక్షల మద్యం అమ్మకాలు జరిగాయి. 2016 డిసెంబర్‌లో మద్యం అమ్మకాలు రూ.43 కోట్లు జరుగగా, ఈసారి సుమారుగా రూ.50కోట్ల జరుగడంతో గత సంవత్సరం కంటె రూ.7 కోట్ల ఎక్కువగా అమ్మకాలుజరుగాయి. చిన్నాఘన్‌పూర్ ఐఎంఎల్ డిపో నుంచి మెదక్, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని 10 సర్కిళ్ల పరిధిలో ఉన్న వైన్స్‌లు, బార్‌లకు మద్యం సరఫరా అవుతుంది. గత సంవత్సరం ఈ రెండు జిల్లాలతో పాటు సిద్దిపేట జిల్లాలోని రెండు సర్కిళ్ల పరిధిలో 127 వైన్స్‌లు, బార్‌లు ఉండగా, ఈ సంవత్సరం సిద్దిపేట జిల్లాలోని రెండు సర్కిళ్ల పరిధిలో 11 వైన్స్‌లు తగ్గడంతో 111 వైన్స్‌లు, బార్‌లకు మాత్రమే మద్యం సరఫరా అయ్యింది. అయినప్పటికి అమ్మకాలు మాత్రం గత సంవత్సరం కంటే పెరగడంతో ఈసారి కొత్త సంవత్సర వేడుకలను ఎంత ఎంజాయ్ చేశారో అర్థమవుతుం ది. జిల్లాలోని కొల్చారం మండలంలోని చిన్నాఘన్‌పూర్ శివారులో ఉన్న ఇండియన్ మేడ్ లిక్కర్ డిపో గణాంకాల ప్రకారం 2016వ సంవత్సరంలో డిసెంబర్ 28న రూ. 2,77 ,91,67 8లు, 29న రూ. 1, 78, 15,465లు,30న రూ. 3,49, 93, 953లు, 31నరూ. 2,30, 32,765లు అమ్మకాలు జరుగ్గా, 2017 డిసెంబర్ 28న 9825 కాట్లన ఐఎంఎల్, 7883 కాటన్ల బీరు రూ. 5,31,48,561లు, డిసెంబర్ 29న 3137 కాటన్ల ఐఎంఎల్, 5822 కాటన్ల బీరు రూ. 1,99,07,719లు, డిసెంబర్ 30న 4523 కాటన్ల ఐఎంఎల్, 8182 కాటన్ల బీరు రూ. 2,89,52,795లు, 31న 1696 కాటన్ల ఐఎంఎల్, 3119 కాటన్ల బీరు రూ. 1,10,16,008లు అమ్మకాలు జరిగాయి. సంవత్సరం నాలుగు రోజుల్లో రూ.10,36,33,861(గత సంవత్సరం) అమ్మకాలు జరుగాయి. రూ. 11,30,25,083(ఈ సంవత్సరం)అమ్మకాలు జరిగాయి. అంటే చివరి నాలుగు రోజుల అమ్మకాల్లోనే సుమారుగా కోటి రూపాయల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ నెలలో మొత్తం రూ. ఏడు కోట్ల మేర మద్యం అమ్మకాలు ఎక్కువగా జరిగాయి. ఇదిలా ఉండగా కొత్త సంవత్సర వేడుకల్లో మద్యానికి తోడు మటన్, చికెన్‌కు జిల్లావాసులు మరో కోటి రూపాయల వరకు ఖర్చు చేశారు.



ఐఎంఎల్ డిపోలోని మద్యం కాటన్లు



మద్యం దుకాణం

స్వచ్ఛ సర్వేక్షణ్ 'ఎక్స్‌పోసర్ విజిట్'

బోడుప్పల్ రిసోర్స్ పార్కును సందర్శించిన మెదక్ సిబ్బంది

బోడుప్పల్: మెదక్ పురపాలక సంఘు సిబ్బంది స్వచ్ఛ సర్వేక్షణ్ 'ఎక్స్‌పోసర్ విజిట్'లో భాగంగా బోడుప్పల్‌లో పర్యటించారు. బోడుప్పల్ పురపాలక సంఘం 'సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ రిసోర్స్ పార్కు'ను వారు మంగళవారం సందర్శించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీకి అవసరమైన మార్కుల సాధన దిశగా అధికారులు ఈ పర్యటన నిర్వహించారు. దీనిలో భాగంగా మెదక్ పురపాలక సంఘు కమిషనర్ ప్రసాద్ తన సిబ్బందితో కలిసి ఎక్స్‌పోసర్ విజిట్ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా 'సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ రిసోర్స్ పార్కు' వివరాలను బోడుప్పల్ పురపాలక సంఘు కమిషనర్ ఆర్. ఉపేందర్‌రెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్ బండా జనార్దన్‌రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ జరుగుతున్న తడిచెత్త, పొడిచెత్త సేకరణ, తడిచెత్తతో వర్మీకాంపోస్టు ఎరువు తయారి కేంద్రం, పొడిచెత్త రీసైక్లింగ్ యూనిట్‌లను వారు పరిశీలించారు. దీనికి తోడు బోడుప్పల్, మెదక్ పురపాలక సంఘాల్లో జరుగుతున్న తీరుతెన్నులను వారు విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పురపాలక అధికారులు ఎం. లావణ్య, జి. సునిత, శానిటరి ఇన్‌స్పెక్టర్ సాజిద్, సీహెచ్. శ్రీను, వెంకట్, కిరణ్ పాల్గొన్నారు.



వేస్టు మేనేజ్‌మెంట్ రిసోర్స్ పార్కువద్ద మెదక్ పురపాలక సిబ్బంది

బంజరుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

జహీరాబాద్,నమస్తే తెలంగాణ : బంజరుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని, సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారని ఎమ్మెల్సీ రాములు నాయక్ చెప్పారు. మంగళవారం మొగుడంపల్లి మండలంలోని ఉప్పరిపల్లి తండాలోని మోతీమాత జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకుని మాట్లాడారు. బంజరుల పిల్లలు చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందన వివరించారు. రాష్ట్రం ప్రభుత్వం బంజరా భవనం నిర్మాణం కోసం రూ.1.10 కోట్ల మంజూరు చేసిందన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం సేవాలాల్ జయంతి అధికారికంగా నిర్వహించడం లేదని తెలంగాణలో సీఎం కేసీఆర్ అధికారికంగా నిర్వహిస్తున్నారని బంజరులు గుర్తు చేసుకోవాలన్నారు. జహీరాబాద్‌కు పక్కన ఉన్న కర్ణాటకలో సైతం సేవాలాల్ జయంతి అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. మోతీమాత దేవాలయం వద్ద సామూహిక భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు మంత్రి హరీశ్‌రావు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. జాతరను నిర్వహించేందుకు ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేసిందన్నారు. నిధులను దేవాలయ కమిటీ ఖాతాలో వేస్తామన్నారు. మోతీమాత దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సౌకర్యాలు కల్పించిందన్నారు. దేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో ఎక్కడ కూడా బంజరులకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, అదే తెలంగాణలో ఎన్నో పథకాలు అమలవుతున్నాయన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎండీ ఫరీదుద్దీన్

రైతుల శ్రేయస్సును ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు

టీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్

గజ్వేల్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం సాగుకోసం నిరంతర విద్యుత్‌ను అందిస్తుంటే రైతుల శ్రేయస్సును ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని టీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మధులు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో సాగుకు నిరంతర 8గంటల పాటు కరెంటు ఇవ్వలేని ప్రతిపక్షాలు నేడు ఓర్వలేక ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. రైతులు బాధలు తెలుసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ వారి శ్రేయస్సు కోసం నిరంతరం కరెంటును సరఫరా అయ్యే విధంగా చేసిన ఘనత దేశంలోనే ఆయనకు దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో కోటి ఎకరాల మాగానికి సాగునీరు అందించే ఉద్దేశ్యంతో చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు, కాల్వల నిర్మాణ పనులు త్వరితగతిన జరుగుతున్నాయని ఇదంతా సీఎం కేసీఆర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుల ఘనతే అన్నారు. ప్రతి రైతు వెంట సంతోషం వ్యక్తమవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని రంగాలకు అధిక ప్రాధాన్యతను కల్పించి నేడు దేశంలోనే నెంబర్ వన్ ప్రభుత్వంగా నిలుస్తుందన్నారు. అన్ని సామాజిక వర్గాలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలను అమలు చేసి కోట్లాది రూపాయలను ప్రభుత్వం నేడు వెచ్చిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాలుపంచుకున్న ఏర్రోళ్ల శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో టీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పాండుగౌడ్, టీఆర్‌ఎస్ నాయకులు పాల రమేశ్‌గౌడ్, అహ్మద్, నిజాం, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్

కలెక్టర్ భారతి హోళికేరి బదిలీ

- జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా నియామకం
- జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక ముద్ర
- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా మాణిక్‌రాజ్ కణ్ణన్





మెదక్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ: కలెక్టర్ భారతి హోళికేరి బదిలీ అయ్యారు. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా మాణిక్‌రాజ్ కణ్ణన్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా మెదక్ జిల్లా ఏర్పాటైంది. 2016 అక్టోబర్ 11న నూతన జిల్లా ఆవిర్భవించింది. అదేరోజు తొలి మెదక్ జిల్లా కలెక్టర్‌గా భారతి హోళికేరి బాధ్యతలు చేపట్టారు. 14 నెలల 22 రోజులు జిల్లా కలెక్టర్‌గా విధుల్లో కొనసాగారు. భారతి హోళికేరి జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేశారు. జిల్లాను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషి చేశారు. ఓడీఎఫ్ జిల్లాగా రూపొందిన సందర్భంగా మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి భారతి హోళికేరిని సన్మానించారు. కలెక్టర్‌గా భారతి హోళికేరి ప్రధానంగా జిల్లాలో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ దవాఖానలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్కారు దవాఖానల్లో డెలివరీలు పెరిగేలా చూశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రక్త, కంటి పరీక్షలు నిర్వహించేలా ప్రత్యేక కృషి చేశారు. గర్భిణులకు పౌష్టికాహారం అందజేయడంలో ఆమె భాగస్వామి అయ్యారు. ఇటీవల జాతీయ స్థాయిలో స్వచ్ఛత పురస్కారాన్ని అందుకున్నారు. జిల్లా అభివృద్ధిపై 14 నెలల కాలంలో తనదైన ముద్ర వేశారు. పాలనాపరంగా పలు సంస్కరణలు తెచ్చారు. అన్నిశాఖలను సమన్వయం చేస్తూ ముందుకు సాగారు.

'సీఎంఆర్ఎఫ్' పేదలకు వరం

టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి

మెదక్, నమస్తే తెలంగాణ: సీఎం సహాయనిధి పేదలకు వరం అని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డిప్యూటీ స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గంలో 26 మందికి మంజూరైన రూ.5.31 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధితో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రతి పేదవారి వైద్యానికి సాయం అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, మాజీ కౌన్సిలర్ చింతల నర్సింలు, హవేళీ ఘణపూర్ సర్పంచ్ సాయిలు, టీఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, నథానియల్ తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న దేవేందర్‌రెడ్డి

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

వెల్దుర్తి: 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్రలో నిలుస్తారని ఎంపీపీ సునీతాప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ లక్ష్మీశ్రీనివాస్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం సిద్ధిరాములుగౌడ్ అన్నారు. మంగళవారం దామరంచలో రైతులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కరంట్ కష్టాలు తప్పవని ఎద్దేవా చేసిన సీమాంధ్ర పాలకులకు కనువిప్పు కలిగిందన్నారు. తనదైన వ్యూహరచనతో సీఎం కేసీఆర్ మూడేండ్ల కాలంలోనే అన్నివర్గాలకు 24 గంటల నిరంతర విద్యుత్ అందించి చరిత్రలో నిలిచారన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాలను అధిగమిస్తూ అగ్రగామిగా తెలంగాణను నిలిపేందుకు సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల కాలంలో కరంట్ కోసం రైతులు ప్రాణాలు విడిచారని, రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు చేసి పోలీసులతో లాఠీదెబ్బలు తిన్న రైతుల కండ్లలో నేడు సంతోషం వెల్లివిరుస్తుందన్నారు. రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించి అవసరం మేరకు మాత్రమే బోరు మోటర్లను నడుపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణన్, సర్పంచ్ దుర్గారెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, ముల్కశ్రీను, కిషన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రామాయంపేట: ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి విద్యుత్ కార్మికులు పాలాభిషేకం చేశారు. మంగళవారం రామాయంపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఉద్యోగులతో కలిసి రామాయంపేట ఏడీఈ సంతోశ్‌కుమార్ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపన్నహస్తం ఇస్తున్నారన్నారు. ఉద్యోగుల పాలిట పెద్దన్నలా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. కార్మికుల కష్టాలను తెలుసుకుని ఎప్పటికప్పుడు ఆదుకుంటున్న గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. విద్యుత్ ఉద్యోగులకు గతంలో ఎప్పుడూ న్యాయం జరుగలేదని, కేవలం కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే పూర్తి న్యాయం దక్కుతుందన్నారు. కార్మికులకు ఇంక్రిమెంట్లతో పాటు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట, రామాయంపేట ఏఈలు ప్రశాంత్‌కుమార్, స్వామితో పాటు ఫోరం సత్యనారాయణ, పంబాల శ్రీనివాస్, లైన్‌మెన్ బాలయ్య, కుమార్, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



వెల్దుర్తి: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



రామాయంపేట: సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఉద్యోగులు



కిరాయి కట్టలేదని..

నర్సాపూర్, నమస్తే తెలంగాణ: సంవత్సరం నుంచి బకాయి పడ్డ అద్దెను వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని ఎస్టీవో కార్యాలయానికి ఉదయం ఇంటి ఓనర్ తాళం వేశాడు. కార్యాలయానికి సిబ్బంది వచ్చినా తీయకపోవడంతో బయట నిరీక్షించారు. ఎస్టీవో తన సొంత ఖాతా నుంచి చెక్కు ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది.



ఎస్టీవో కార్యాలయానికి తాళం వేస్తున్న దృశ్యం

టీచర్లు లేరని..



ఇంటికెళ్తున్న విద్యార్థులు

చిలిపిచెడ్: చండూర్ గ్రామ పంచాయతీ గుజిరి తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు రాకపోవడంతో సర్పంచ్ లక్ష్మి భర్త రాజు విద్యార్థులను బయటకు పంపి తాళం వేశారు. ఇక్కడ విద్యావలంటీర్ టీఆర్‌టీ కోచింగ్ కోసం వెళ్లడంతో చదువు చెప్పేవారు కరువయ్యారన్నారు. ఈ విషయం ఎంఈవో దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే పాఠశాలకు చేరుకొని తాళం తీయించారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ ఇప్పటి నుంచి ప్రతి రోజూ చండూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు నరేశ్ పాఠాలు చెబుతారన్నారు.

ఆ బిల్లును రద్దు చేయాలి

మెదక్, నమస్తే తెలంగాణ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ దవాఖానలను ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. కలెక్టర్ భారతి హోళికేరిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు చంద్రశేఖర్, నవీన్, విజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే కమిషన్ బిల్లు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైద్యులు

Find the value of 13_{c_r}?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

10th Class MATHS SPECIAL

BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \dots\dots nc_r x^{x-2}\cdot a^2 + \cdots . + n_{c_n a^2}$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \dots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \dots\dots c_n$

→ $T_{r+1} = n_{c_r} x^{n-r} a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \dots + (-1)^r x^r + \dots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \dots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \dots + (-1)^r (r+1)x^r \dots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \dots (r+1)x^r + \dots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)\frac{p}{q} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\dots\dots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots \infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \dots \frac{(-1)^r p(p-q)}{r!} \dots \frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \dots\dots \infty$

(iii) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots . \infty$

(iv) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots . + \frac{p(p+q)\dots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots \infty$

2 Marks

1) If 22_{cr} is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13_{cr}

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $_{c_{11}}$]

i.e., $22c = 22_{cr}$

$\frac{22^{11}}{2_1}$

$22c_{11} = 22_{cr}$

$[n_{c_r} = n_{c_s}\ then\ [r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1 \times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)\frac{-2}{3}$ is valid

Sol: - Given $(2+3x)\frac{-2}{3} = 2\frac{-2}{3}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-2}{3}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

∴ $\left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3},\frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7}-2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7}-2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{t_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_0 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \dots + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_0 + C_1x + C_2x^2 + \dots + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \dots\dots + C_n2^n$

∴ $C_0 + 2C_1 + 4C_2 + \dots\dots + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \dots . + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots . . + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \dots . + a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \dots . + a_{2n\to} \dots\dots\dots (2)$

Put $x = -1$ in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \dots . + a_{2n} \dots\dots (3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots . + a_{2n})$

∴ $a_0 + a_2 + \cdots . + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2\cdot^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503}\cdot 2$

$= (17-1)^n\cdot 2$ where n = 503

$= ({}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} \dots\dots + {}^nC_{n-1} 17 - 1) . 2$

$= 2[{}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} - \dots\dots + {}^nC_{n-1}{}^{17}) - 2$

$= 17[2({}^nC_0 \cdot 17^{n-1} - {}^nC_1 17^{n-2} \dots . + {}^nC_{n-1} 17)] - 2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{C_r} Now the coefficient of $(2r+4)^{th}$ term $21C_{2r}+3$.Now the coefficient of $(3r+4)^{th}$ term $21C_{3r}+3$ given coefficient are casual

→ ${}^{21}C_{22} = 21C_{3r} + 3$

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \dots\dots$ then find the value of x^2+4x

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \dots\dots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^3} + \dots\dots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1+\frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots , \dots\dots \infty$

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \to x = \frac{2}{3}$

∵ $1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots (1+x)\frac{-P}{q}$

∴ $1 + \frac{3}{1!} + x = \left(1\frac{-2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2+6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

→ $1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

→ $1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

→ $1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \to x = \frac{2}{5}$

∵ $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-P}{q}$

∴ $1 + \frac{P}{1!}x = \left(1-\frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

→ $(1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \to 1 + x^2 + 2x = \frac{5}{3}$

→ $x^2 + 2x = \frac{5}{3} - 1 \to x^2 + 2x = \frac{2}{3}$

→ $3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

→ $x = \frac{9}{100} = \frac{2}{100}$

∵ $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-D}{q}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

∴ $\frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r \cdot a_2 = {}^nC_r \cdot a_3 = {}^nC_{r+1} \cdot a_4 = C_{r+2}$

LHS $= \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S $= \frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_{r+1}}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

∴ $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2^{nd} and 4^{th} terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r a^{n-r} x^r$

2^{nd} term = $T_2 = T_{1+1} = {}^nC_1 a^{(n-1)} x^x = 240$ ....(1)

3^{rd} term = $T_3 = T_{2+1} = {}^nC_2 (a)^{n-2}(x)^2 = 720$ ....(2)

4^{th} term = $T_4 = T_{3-1} = {}^nC_3 (a)^{n-3}(x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \to \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

→ $\frac{n-1}{2} \times a^{-1} \times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

→ $\frac{x}{a} = \frac{6}{n-1} \dots (iv).\ \frac{{}^nc_r}{{}^nc_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{{}^nc_3 a^{n-3}}{{}^nc_2 a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3} \times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right] \times \left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \dots\dots (v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{3}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

From $(iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \dots (vi)$

Substitute x values in equally (i)

$S_{c_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

∴ $a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ ∴ $a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th}, $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

17. సర్కారియా కమిషన్

- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వ ర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాలు పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం

- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి

- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వా యం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం

- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూ లన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?



ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా



2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం

- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?

- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు

- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?

- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమై నదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాం గం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?

- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు

- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి-మార్చి - బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్-డిసెంబర్ - శీతాకాల సమావేశాలు
  3) జూలై-ఆగస్టు - వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్

- స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం

- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజే స్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం

- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్ద రిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు

- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?

  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.
  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?

- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్

- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచే స్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబ డతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?

- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టి వేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు

- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?

  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు

- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమై నది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?

- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమి స్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సల హాను పాటిస్తారు.

2. గవర్నర్ వివేచనాధికారాలు?

  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ

- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసనసంబంధ అధికారాలు ఏవేనా రెండు రాయండి.

  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయి దా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామి నేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి

- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?

  1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?

- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్ఠంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?

- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్

- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు

- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్ర ప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?

  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హ తలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?

  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?

- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబి తాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధి కారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి. ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతి తపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా

- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబి తాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధి కారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా

- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు

- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరిం చారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

మెదక్
ntnews.com ntmedak.com

సమతుల్య ఆహారంతో ఆరోగ్యకరమైన జీవనం


కిట్లను అందజేస్తున్న ఎంపీడీవో, డాక్టర్

రేగోడ్:సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించవచ్చని రేగోడ్ ఎంపీడీవో బస్వన్నప్ప అన్నారు. మండల కేంద్రం పీహెచ్‌సీలో మంగళవారం సంపూర్ణ స్వస్థత – ఆరోగ్యం అందరి హక్కు అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. సహజ సిద్ధమైన ధాన్యపు గింజలు, కూరగాయలు, పండ్లను భుజించాలని సూచించారు. ఆహారంలో నూనెను తక్కువగా వాడుకోవాలని తెలిపారు. క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు, గుండెపోటు, పక్షవాతం లాంటి వ్యాధుల నిర్ధారణకు నిర్వహించనున్న సర్వేలో అందరూ పాల్గొని వ్యాధులను తగ్గించుకునేందుకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టర్ శ్వేతప్రియ, సర్పంచ్‌లు సునీతానారాయణ, సంగమేశ్వర్, రవీందర్, పాల్గొన్నారు.

‘24గంటల విద్యుత్ అందిస్తున్న ఘనత కేసీఆర్‌దే’


ప్రేమ్‌కుమార్

అల్లాదుర్గం: దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నదని టీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. గతంలో రైతులు విద్యుత్ కోసం ఆందోళనలు చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉండేది. ఇప్పుడు అలా కాకుండా నిరంతర కరెంట్ సరఫరా అవుతుందన్నారు.24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు

మరుగుదొడ్లను వినియోగించుకోవాలి


గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ సత్యనారాయణ

చిన్నశంకరంపేట: వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సర్పంచ్ సత్యనారాయణ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని అంబాజీపేటలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో పీఆర్డీ కోటిలింగం మాట్లాడుతూ నిర్మించుకున్న మరుగుదొడ్లను వినియోగించుకోకుంటే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను నిలిపివేస్తామన్నారు. సంపూర్ణ పారిశుద్ధ్యం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం గ్రామంలో అవసరమైన చోట మురికి కాలువలు, సీసీ రోడ్లను నిర్మించాలని గ్రామ సభలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నిఖిల, పంచాయతీ ఈవో లక్ష్మణాచారి, వార్డు సభ్యుడు పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

మెదక్ మున్సిపాలిటీ : స్కీం వర్కర్ల ఈ నెల 5వ తేదీన నిర్వహించే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ పిలుపునిచ్చారు. ఈ నెల 17న దేశ వ్యాప్తంగా స్కీం వర్కర్ల సమ్మె ఉందన్నారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనాల అమలు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అన్నారు.

టీ మాస్ సదస్సును విజయవంతం చేయాలి

టేక్మాల్: మండల కేంద్రవలో 7వ తేదీన నిర్వహించే టీ మాస్ సదస్సును విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ కోరారు. మంగళవారం టేక్మాల్‌లోని మార్కెట్ ఆవరణలో అన్ని సామాజికవర్గాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సమన్వయంతో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషిచేస్తామన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌ను విజయవంతం చేయాలి

డీఎంసీ మల్లీశ్వరి

మెదక్ మున్సిపాలిటీ :స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని డీఎంసీ మల్లీశ్వరీ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని 15వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదక్ పట్టణంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. మెదక్ మున్సిపాలిటీని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ముందుంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీవోలు సంధ్య, దేవపాల, ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎంసీ మల్లీశ్వరి

మెదక్ డివిజన్ రిపోర్టర్ల ఫోన్ నంబర్లు	
మెదక్	9392037100
మెదక్‌మున్సిపాలిటీ	9440189965
మెదక్ కలెక్టరేట్	9490010025
మెదక్ రూరల్	9989936308
చిన్నశంకరంపేట	9959041961
హవేళిఘనపూర్	9542522093
పెద్ద శంకరంపేట	9441216720
పాపన్నపేట	9396411142
టేక్మాల్	9949504071
రేగోడ్	9949987965
అల్లాదుర్గం	9441647810

కమ్యూనిటీహాల్ నిర్మించాలి


సర్పంచ్‌ను కలిసిన నాయీబ్రాహ్మణులు

హవేళిఘణపూర్: మండల పరిధిలోని రాజ్‌పేట గ్రామంలో నాయీ బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి కృషి చేయాలని నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు అడివయ్య మండల అధ్యక్షుడు శంకర్ గ్రామ సర్పంచ్ రేఖనాగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ లేక నాయీబ్రాహ్మణులకు సమావేశాలు నిర్వహించుకోవాలనుకుంటే ఇబ్బందులకు గురువుతున్నామన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి గాను డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరు చేసే విధంగా చూడాలని సర్పంచ్‌కు వివరించారు.

హిందూ ధర్మం అన్ని ధర్మాలకు మూలం

రేగోడ్: హిందూ ధర్మం సనాతనమైనదని, అన్ని ధర్మాలకు మూలస్తంభం లాంటిదని బిచ్కుంద పీఠాధిపతి సోమలింగ శివాచార్య మహారాజ్ అన్నారు. మండల పరిధిలోని ఆర్.ఇటిక్యాల గ్రామంలో సోమవారం రాత్రి ధార్మిక జాగృతి సత్సంగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు బైక్‌ర్యాలీతో గ్రామంలోకి ఆహ్వానించారు. సత్సంగ్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మం గొప్పతనం గురించి ఇంకా పూర్తి స్థాయిలో తెలుసుకోని కొందరు అజ్ఞానంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సత్సంగ్‌లతో అందరిలోనూ సత్ప్రవర్తన అలవర్చుకోవడమే కాకుండా ధర్మ పరిరక్షణ సాధ్యపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సోమలింగ శివాచార్య మహారాజ్‌కు భక్తులు పాదపూజలు నిర్వహించారు. అనంతరం ఎల్‌ఐసీ క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్‌ఐసీ చైర్మన్ క్లబ్ మెంబర్ ప్రభాకర్ పాల్గొన్నారు.


సత్సంగ్ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ

రేగోడ్: మండలంలోని పీఆర్టీయూ, టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమాలను మండల కేంద్రంలో మంగళవారం వేర్వేరుగా నిర్వహించారు. ఎంఈవో అశోక్‌కుమార్ అధ్యక్షతన స్థానిక ఏఎస్ఐ నారాయణ, సర్పంచ్ సునీతానారాయణ క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో సంఘాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అంజిబాబు, శ్రీనివాస్, నాగయ్య, రాజు, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అజయ్ పాల్గొన్నారు.


రేగోడ్:పీఆర్టీయూ క్యాలెండర్లను అందజేస్తున్న ఏఎస్ఐ నారాయణ

అల్లాదుర్గం: పీఆర్టీయూ 2018 క్యాలెండర్‌ను మంగళవారం స్థానికి మండల వనరుల కేంద్రం ఆవరణలో మండల విద్యాధికారి పోచయ్య ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు జనార్దన్, ప్రధాన కార్యదర్శి నాగరాజు,రాష్ట్ర బాధ్యులు కిష్టయ్య, ప్రధానోపాధ్యాయులు ధనుంజయ,అనురాధ, రవికుమార్,ఉపాధ్యాయులు సత్యనారాయణ, దేవదాస్ , భుజంగం ,సత్యకుమార్ ,శివకుమార్, వీరేశం, రాజు, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, హబీ బ్, పాల్గొన్నారు


చిన్నశంకరంపేట: ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు


అల్లాదుర్గం: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మండల విద్యాధికారి పోచయ్య

కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

చిన్నశంకరంపేట: కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం చిన్నశంకరంపేటలో ఆయన 2018 సంవత్సరం ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ యూ రాష్ట్ర నాయకుడు కర్రె పోచయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, సాయిలు, ఆర్థిక కార్యదర్శి నాగేందర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శివప్రసాద్, మండల నాయకులు బాబు, విష్ణువర్ధన్, శ్రీనివాస్, జహీర్, హరిబాబు, వేణు, గోపాల్, శివకృష్ణ, మహేశ్, జబ్బార్, రాజు, అశోక్, పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా సైన్స్ అధికారి


నూతన సంవత్సరం పురస్కరించుకుని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా నోడల్ అధికారి మధుమోహన్, శోభారాణి మంగళ వారం కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభా కాం క్షలు తెలియజేశారు. - మెదక్, నమస్తే తెలంగాణ

నేడు విద్యుత్ అంతరాయం

మెదక్, నమస్తే తెలంగాణ: హవేళిఘణపూర్, మెదక్ మండల పరిధిలోని పాతూర్, మక్తభూపతిపూర్ సబ్ స్టేషన్‌తో పాటు చిన్నశంకరంపేట మండల పరిధిలోని చిన్నశంకరంపేట, శాలిపేట సబ్ స్టేషన్‌ల్లో మరమ్మతుల వల్ల ఆయా పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏడీఏ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

టేక్మాల్ పాఠశాలలో కొత్త సంవత్సర వేడుకలు


కేక్‌కట్ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

టేక్మాల్: నూతన సంవత్సర వేడుకలను టేక్మాల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయు లు, విద్యార్థులు కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మిజ్బావోద్దీన్, ఉపాధ్యాయులు మాధవాచార్యులు, పాండు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గుడిసెలు దగ్ధం


కాలిబూడిదైన సామగ్రి


రోడ్డునపడిన బాధితులు

హవేళిఘణపూర్ : విద్యుదాఘాతంతో పూరిగుడిసెలకు నిప్పంటుకొని రూ.6లక్షల విలువ నష్టం జరిగిన సంఘటన మండల పరిధిలోని రాజ్‌పేట గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పిరాని దాసుకు చెందిన గుడిసెకు నిప్పంటుకొని అందులో ఉన్న గ్యాస్ సిలిండ్ పేలడంతో మరింత మంటలు చెలరేగి పక్కనే ఉన్న రాములు, యేసు స్వామి, సాయిలు గుడిసెలకు కూడా మంటలు వ్యాపించాయి. మంటలను అదుపు చేస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన వెంకటికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో బాధితులకు చెందిన నిత్యావసర వస్తువులైన బియ్యం, బట్టలు, ఇతర సామగ్రి కాలిబూడిదయ్యాయి. పిరాని సాయిలుకు చెందిన రూ.25నగదు కాలిబూడిదైనట్లు బాధితుడు పేర్కొన్నాడు. సంఘటన స్థలానికి తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీకాంత్ పరిశీలించి పంచనామా నిర్వహించారు. దాదాపు రూ.6లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.

బాధితులకు ద్వారకా చారిట్రబుల్ ట్రస్టు చేయూత

మెదక్ ద్వారకా చారిట్రబుల్ ట్రస్టు చైర్మన్ మ్యాడం బాలకృష్ణ ఆధ్వర్యంలో పూరిండ్లు దగ్ధమై రోడ్డున పడి కుటుంబాలకు నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. ఇండ్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితులకు ద్వారకా చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ బాలకృష్ణ బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేఖానాగేశ్వర్‌రావు, తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీకాంత్‌లు ఉన్నారు.

హెచ్ఐవీతో వివాహిత మృతి

చిలిపిచెడ్: హెచ్ఐవీ మహమ్మారి నాలుగు సంవత్సరాల క్రితం తండ్రిని,ప్రస్తుతం తల్లిని మింగేసి ఏమి తెలియని పిల్లలను అనాథలుగా చేసింది. వివరాల్లోకి వెళ్లితే చిలిపిచెడ్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ (35) మృత్యువాత పడింది. దీంతో అనాథలుగా మారినా పిల్లల సంఘటనను చూసి అందరీ హృదయాలను కలచివేసింది. పిల్లల్ని వారి తల్లిని చూసిన బంధువులు బోరున విలపించారు. మృతురాలికి సొంత ఇల్లు కూడా లేదని, ప్రభుత్వం పిల్లల్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


(ఫైల్)


రియాజ్ మృతదేహం

మెదక్, నమస్తే తెలంగాణ : సోమవారం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మెదక్ పట్టణానికి చెందిన సయ్యద్ రియాజ్(20) మృతి చెందాడు. హైదరాబాద్‌లోని సీగ్గిలో ఫుడ్ సప్లయర్‌గా పని చేస్తున్న రియాజ్ ఫుడ్ డెలివరీ కోసం ద్విచక్రవాహనంపై లోటస్ దవాఖాన మీదుగా వెళ్తుండగా బస్సు ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలపాలై దవాఖానకు తరలిస్తుండగానే మృతి చెందాడు. మంగళవారం మెదక్‌లో అంత్యక్రియలను నిర్వహించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్


నిందితులను చూపుతున్న పోలీసులు

చేగుంట : పేకాటస్థావరాలపై పోలీసులు దాడిచేసి ఆరుగురి పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు నార్సింగి ఎస్ఐ కొనకంచి సత్యనారాయణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి మండల పరిధిలోని వల్లూర్ అటవీ ప్రాంతంలో కచ్చితమైన సమాచారం మేరకు పేకాటస్థావరాలపై మంగళవారం సాయంత్రం దాడిచేసి వారి వద్ద రూ.79వేల నగదు 6సెల్‌ఫోన్లు,2బైకులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారిపై కేసునమోదు చేసినట్లు వారు తెలిపారు.

విజేతలకు నగదు అందజేత


గెలుపొందిన తెలంగాణ జట్టుతో పుట్టిరాజు


గెలుపొందిన జట్టుకు నగదును అందిస్తున్న దృశ్యం

రామాయంపేట: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న కబడ్డీ పోటీల్లో గెలుపొందిన మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పుట్టిరాజు నగదు బహుమతులను అందజేశారు.మంగళవారం గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న 65వ జాతీయ కబడ్డీ క్రీడల సందర్భంగా ముఖ్య అతిథిగా పుట్టి రాజు హాజరయ్యారు. స్టేడియంలో తెలంగాణ వర్సెస్ అస్సాం మహిళల జట్టు తలపడింది. ఈ ఆటల్లో తెలంగాణ జట్టు గెలుపొందడంతో జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జట్టులో పాల్గొన్న జట్టుకు ఉమెన్ ఆఫద మ్యాచ్ అవార్డు ప్రదానంతో పాటు నగదును పుట్టి రాజు అందజేశారు.

సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి


మాట్లాడుతున్న టీమాస్ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపతి వెంకటేశ్వర్లు

మెదక్ మున్సిపాలిటీ : సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని టీ మాస్ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్య వేదిక(టీమాస్) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 186వ జయంతి సందర్భంగా మెదక్ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని, సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సెమినార్‌కు ముందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీమాస్ ఫోరం జిల్లా కన్వీనర్ నాగరాజు, మహిళ ఉపాధ్యాయురాలు, కవి, రచయిత కవిత,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బస్వరాజ్, నీలంబాబు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో మౌలిక వసతులు


పాఠశాలకు బెంచీలను బహూకరిస్తున్న దృశ్యం

వెల్దుర్తి: దాతల సహకారంతో మారుమూల గ్రామాల్లోని పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు అవుతున్నాయని ఎంపీపీ సునీతా ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ లక్ష్మీశ్రీనివాస్, ఎంపీడీవో కృష్ణన్, ఎంఈవో యాదగిరిలు అన్నారు. దామరంచ ప్రాథమికోన్నత పాఠశాలకు ఎంపీపీ సునీతాప్రతాప్‌రెడ్డి, ఎంఆర్ఈఎం విద్యాసంస్థల అధినేత మల్లారెడ్డిలు సంయుక్తంగా 25 బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన జరుగుతుందని, కొన్ని వసతుల కల్పనలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. వాటిని గ్రామంలోని పలువురు దాతలు ముందుకు వచ్చి ఆదుకుంటే చిన్నారులకు అండగా ఉంటుందన్నారు. పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వంపై ఆధార పడకుండా తమ స్థాయిలో సహకారం అందిస్తే పాఠశాలల వసతులు మెరుగవుతాయన్నారు. విద్యార్థులు సైతం అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. పాఠశాల పూర్వ విద్యార్థి జ్యోతి కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించగా, విద్యనభ్యసిస్తున్న మరో విద్యార్థి జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌లో బహుమతిని పొందారని వారిని ఆరద్యంగా తీసుకొని తోటి విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులతెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఎంసీటీసీల ఫోరం సిద్దిరాంలుగౌడ్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, ముల్కశ్రీను, కిషన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి,కృష్ణారెడ్డి, మైసయ్య,విఠల్,హెచ్ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు నవీన్, ప్రదీప్, శ్రీమాన్, జ్యోతి,విద్యార్థులు పాల్గొన్నారు.

దిగువ వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

తూప్రాన్, నమస్తేతెలంగాణ: అభివృద్ధి పనులను చేపట్టేందుకు టెండరు దక్కించుకున్న జీఎమ్మార్ సంస్థ పనులు ప్రారంభించడంలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తుందని వెంటనే పనులు ప్రారంభించాలని తూప్రాన్ టీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. తూప్రాన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయరహదారిపై తూప్రాన్ బైపాస్ వద్ద నాగులపల్లి చౌరాస్తా ప్రమాదకరంగా మారిందని ఇప్పటికే చాలా మంది రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని వారు తెలిపారు. ప్రమాదాలను అరి కట్టాలనే ఉద్దేశంతో అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనే విషయాన్ని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సుమారు 33 కోట్ల రూపాయలు మంజూరు చేయించారని ఆ నిధుల తో పనులు చేపట్టాల్సిన జీఎమ్మార్ సంస్థ ఇప్పటికీ పనులు ప్రారంభించలేదని తెలిపారు. ఇప్పటికైనా వెంటనే బ్రిడ్జి పనులు ప్రారంభించకపోతే టోల్ గేట్ వద్ద ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. టోల్ గేట్ వద్ద వాహనాల నుంచి చేస్తున్న సూలుపై చూపుతున్న ఆసక్తి బ్రిడ్జి నిర్మాణ పనులపై చూపాలని వారు హితువు పలికారు. ఈ సమావేశంలో నాయకులు రవీందర్‌గౌడ్, ఉపేందర్, అంజి, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన బ్రాహ్మణపల్లి విద్యార్థి

నర్సాపూర్ రూరల్: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి రబ్బీ క్రీడలో జాతియ స్థాయికి ఎంపికైనాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపధ్యాయుడు సత్యగౌండ మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రబ్బీ క్రీడలో లింగాపూర్ గ్రామానికి చెందిన పి.అరుణ్ తన ప్రతిభను కనభరిచి అండర్17 జాతియ స్థాయికి ఎంపికయినాడని పేర్కొన్నారు. ఈ నెల 12 నుంచి 16 వరకు సికింద్రాబాద్‌లో జరిగే జాతియ స్థాయి రబ్బీ క్రీడలో అరుణ్ పాల్గొంటాడని తెలిపారు. అరుణ్ జాతియ స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పీఈటీ శేఖర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


విద్యార్థి అరుణ్

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

కొండపాక: ప్రతి విద్యార్థి విజ్ఞానంతో పాటు నైపుణ్యాన్ని సాధించాలని అదనపు పోలీస్‌కమిషనర్ బాబు రావు అన్నారు. కొండపాక వేద ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాల్యం అత్యంత మధురమైనదన్నారు. తమ చిన్ననాటి సంఘటనలు విద్యార్థులతో చెప్పుకుంటూ గత స్మృతులను నెమరువేసుకున్నారు. బాల్యంలో విద్యార్థి దశ ముఖ్యమైనదని నిజమైన ఆనందం, విద్యకు పునాది అక్కడే దొరుకుతాయన్నారు. చదువు ఒక్కటే కాకుండా ఇతర అంశాల్లోనూ నైపుణ్యాన్ని సాధించేలా విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల ఇష్టాలను గమనించి వారు ఎంచుకున్న రంగంలో ప్రోత్సహించాలని కోరారు. కొత్త సంవత్సరం సందర్భంగా జీవితానికి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని కష్టపడాలని సూచించారు. అబ్దుల్‌కలాం వంటి వారిని ఆదర్శంగా తీసుకొని రాణించాలన్నారు.

విద్యుత్ పొదుపును పాటిద్దాం..



సంగారెడ్డి మున్సిపాలిటీ : తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల జల విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా పడిపోయింది. గ్యాస్ సరఫరా తగ్గి సహజ వాయువు ఆధారిత ఉత్పత్తి కూడా చాలా తగ్గిం ది. బొగ్గు ఆధారిత ఉత్పత్తే ప్రస్తుతం రాష్ట్రాన్ని కాపాడుతుం ది. దీనికి తోడు విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేస్తేనే అంతరాష్ట్ర ట్రాన్స్‌మిషన్ కారిడార్ ద్వారా చాలా పరిమితంగా సరఫరా సాధ్యం అవుతుంది. ఈ పరిస్థితులన్నింటి వల్ల ప్రజలు విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్నారు. దీనిని అధిగమించే వరకు ప్రతి ఒక్కరూ విద్యుత్ వాడటంలో పొదుపు చర్యలు పాటిస్తే, విద్యుత్ కాకుండా డబ్బు కూడా ఆదా అవుతుంది. ఇంధన వనరులను కాపాడుకోవచ్చు. ఒక యూనిట్ పొదు పు చేస్తే 1.2యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసినట్లే అవుతుంది. విద్యుత్ వాడకంపై 'నమస్తే తెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం...

గృహిణులకు విద్యుత్ పొదుపుపై సూచనలు...

- పగలు లైట్లు వీలైనంత వరకు తగ్గించాలి. ఏసీకి బదులు ఫ్యాన్‌లను వాడండి.
- సీఎఫ్ఎల్ బల్బులు, ఎల్ఈడీ బల్బులు, స్లిమ్ ట్యూబ్ లైట్లనే వాడాలి. ఫ్రిజ్ డోర్లను సరిగ్గా మూసి, గ్యాస్కెట్‌లను సరిగ్గా చూసుకోవాలి.
- విద్యుత్ కుక్కర్ కంటే గ్యాస్ స్టౌపై వంట శ్రేయస్కరం. విద్యుత్ ఆదా అవుతుంది.
- తక్కువ బరువు, ఆటోమేటిక్‌గా పని చేసే ఐరన్ బాక్స్‌లను వాడాలి.
- వాషింగ్ మిషన్‌ను పూర్తి లోడ్‌కు సరిపడా బట్టలున్నప్పుడే వాడండి. డ్రైయర్ కాకుండా బట్టలను ఎండలోనే ఆరవేయండి.
- గీజర్‌కు బదులు సోలార్ వాటర్‌ను వాడండి.
- టీవీ చూసిన తర్వాత రిమోట్ కంట్రోల్ కాకుండా పవర్ స్విచ్ ఆఫ్ చేయండి.
- ఉదయం 6గంటల నుంచి 9గంటల వరకు సాయంత్రం 6గంటల నుంచి 10గంటల వరకు ఎక్కువ కరెంట్ అవసరమయ్యే ఏసీ, గీజర్, గ్రైండర్ లాంటి పరికరాలను వాడకండి.
- ఐఎస్ఐ, స్టార్ రేటెడ్ మార్కు గల పరికరాలను మాత్రమే వాడాలి.

విద్యుత్ పొదుపునకు సూచనలు..

- అపరిమిత కాంతి కోసం ఎక్కువ లైట్లు వాడకండి. కిటికీలు తెరచి పనిచేయడం వల్ల సహజమైన వెలుతురు ఉపయోగపడుతుంది.
- నియాన్ సైన్ బోర్డులు బదులు పెయింట్ చేసిన సైన్‌బోర్డులు మాత్రమే వాడాలి.
- దుకాణాలు, షోరూంలు, హోటళ్లలో కాంపాక్ట్ ఫ్లోరోసెంట్, ఎల్ఈడీ లైట్లనే వాడాలి.
- ఏసీలు, కూలర్లు మీ పని వేళలకు ఒక గంట తరువాత ఆన్ చేసి ఒక గంట ముందుగా ఆఫ్ చేయండి.
- హోటళ్ల, లాడ్జీలు, వేడినీటి కోసం సౌరశక్తితో పని చేసే వాటర్ హీటర్లనే వాడండి. వీలైనంత వరకు ఏసీలు బదులు ఫ్యాన్లు వాడండి. ఏసీలు, ట్యూబ్‌లైట్లు, బల్బులు తరచుగా శుభ్రం చేసుకోవాలి.
- కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లు ఛార్జింగ్ పూర్తి కాగానే ఛార్జర్లు తొలగించాలి.
- కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల పనివేళలు అయిన వెంటనే ఫ్యాన్లు, లైట్లు, ఏసీలు తప్పనిసరిగా ఆఫ్ చేయాలి.

విద్యార్థులకు...

- క్లాస్ పూర్తి కాగానే రూంలోని లైట్లు, ఫ్యాన్లు, ఏసీలు ఆపివేయాలి.
- పాఠశాలల్లో వీలైనంత వరకు సహజమైన వెలుతురు, గాలి వచ్చేలా చూడాలి.
- వీలైన చోట్ల సీఎఫ్ఎల్ బల్బులు, ఎల్ఈడీ బల్బులు, స్లిమ్ ట్యూబ్ లైట్లనే వాడండి.
- ట్యూబ్‌లు, ఫ్యాన్‌లను తరచుగా శుభ్రం చేస్తే కాంతివంతంగా ఉంటా యి. ఏసీలు తప్పనిసరైతే వాడండి.
- కంప్యూటర్లు వాడకం పూర్తికాగానే స్విచ్ ఆఫ్ చేయాలి లేదా స్లీప్ మోడ్‌లో ఉంచండి.
- పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత ప్రతి విద్యార్థితో ప్రతిజ్ఞ చేయించండి.
- విద్యుత్ పొదుపును ప్రతి విద్యార్థి పాఠశాలలో, ఇంట్లో తప్పక పాటించే విధంగా చూడండి.

పరిశ్రమదారులకు...

- అవసరాలకు తగిన మోటరును లోడ్ తగినంత దగ్గరగా అమర్చాలి. క్రమం తప్పకుండా చక్రాలకు కందెన వేయండి. అరిగిన బేరింగ్‌లను మార్చండి.
- మోటర్ల టెర్మినల్స్‌కు షంట్ కెపాసిటర్లను అమర్చాలి. మోటర్లు, పుల్లీలను బెల్టులను గట్టిగా బిగించాలి.

- తరతరాలకు విద్యుత్‌ను అందిద్దాం..
- విద్యుత్ వాడకం, పొదుపుపై తగు సూచనలు, జాగ్రత్తలు

- యంత్రాలకు పనిలేనప్పుడు వాటిని ఆపండి. భోజన వేళలు, షిఫ్టులు మారే సమయంలో యంత్రాలు, ఫ్యాన్లు, అవసరం లేని లైట్ల స్విచ్ ఆఫ్ చేయాలి.
- సీలింగ్ ఫ్యాన్ల కన్నా, ఎక్కువ ఎత్తులో ఎగ్జాస్ట్ ఫ్యాన్లు ఏర్పాటు చేసి వాడాలి.
- ఏసీలు ఆఫీసు వేళల కన్నా గంట తర్వాత ఆన్ చేసి సాయంత్రం ఒక గంట ముందు ఆఫ్ చేయాలి. వీలైతే ఏసీలకు బదులు ఫ్యాన్లు వాడండి. ఐఎస్ఐ, స్టార్ రేటెడ్ మార్కు గల పరికరాలనే వాడండి.
- పరిశ్రమల్లో ఇతర కారణాల వల్ల వృథా అయ్యే విద్యుత్‌ను ఎప్పటి కప్పుడు సరిచూసుకోవాలి. ఇందుకోసం సర్టిఫైడ్ ఎనర్జీ ఆడిటర్స్ సలహాలు తీసుకోవాలి.

వ్యసాయదారులకు...

- నీటి పంపుల సామర్థ్యాన్ని బట్టి మాత్రమే మోటర్లను అమర్చుకోవాలి.
- మోటర్లు, సబ్‌మెర్సిబుల్ పంపులను ఎల్లప్పుడూ కండిషన్‌లో ఉంచాలి.
- త్రీఫేజ్ మోటర్‌కు టెర్మినల్స్‌కు సరైన రేటింగ్ గల కెపాసిటర్‌ను అమర్చితే కరెంటు వాడకం తగ్గి, మోటరు చాలా కాలం ఉంటుంది.
- ఎక్కువ నీరు తోడేందుకు, గట్టి పీ.వీ.సీ పైప్‌లనే వాడాలి. తమ సభ్యతను బట్టి తగిన పంటలు వేసుకోవాలి. సెక్షన్, డెలివరీ పైపులకు ఎక్కువ జాయింట్లు, బెండ్లు లేకుండా చూసుకోవాలి.
- ఐఎస్ఐ మార్కు గల పంప్ సెట్లనే కొని తక్కువ ఘర్షణ గల ఫుట్ వాల్వులనే వాడాలి.
- డెలివరీ పైప్‌ను భూమి ఉపరితలం నుంచి రెండు అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి.

జామ.. ఆరోగ్యానికి చిరునామా

- 'సి' విటమిన్ సహజ నిధి
- మధుమేహగ్రస్తులకు చక్కటి ఔషధం
- వివిధ దేశాల్లో పలు విధాలుగా వాడకం

తెలుగులో జామ పండుగా పిలుచుకునే ఈ శీతకాల పండును ఇంగ్లిష్‌లో 'గువా' అంటారు. చలికాలం రాగానే వీధుల్లో ఎక్కడ చూసినా పచ్చగా కనిపిస్తూ నోరూరిస్తుంటాయి. దోర దోరగా.. తక్కువ ధరలో దొరికే ఈ జామ పండ్లు ఆర్యోగానికి చిరునామా అనడంలో సందేహమే లేదు. విటమిన్ సి, కెరోటినాయిడ్స్, ఫోలేట్, పోటాషియం, పీచు, కాల్షియం, ఐరన్.. ఇలా విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉండే అద్భుత ఫలం ఇది. మధుమేహాన్ని నియంత్రణలో ఉంచేందుకు జామ, దాని ఔషధ గుణాలు దోహదం చేస్తాయని ఆధునిక పరిశోధనలు చెబుతున్నాయి.

- మెదక్ కల్చరల్

జామ స్వస్థలం అమెరికా దేశం. 2000 ఏళ్ల క్రితం మధ్య అమెరికాలో ఈ జామ పుట్టిందని వృక్ష శాస్త్రవేత్తల అన్వేషణలో తేలింది. ఉష్ణమండల ప్రాంతంలోనే ఎక్కువగా పెరిగే జామలో అనేక రకాలు వంగడాలు ఉన్నాయి. నిత్యం చలి ఉండే ప్రాంతాల్లోనూ వీటిని కుండీల్లో పెంచి కాయిస్తున్నారు. స్ట్రాబెర్రీ, యాపిల్ మౌంటెన్, నాగ్‌పూర్ సీడ్‌లెస్, అనకాపల్లి, హైబ్రీడ్, రెడ్ సుప్రీమ్ వంటి జామ రకాలు ఉన్నాయి. కరేబియన్ దీవుల్లో కాసేది ఎర్ర జామ. వాణిజ్యం కోసం బాగా పండించేది మనదేశం అయినా ఇతర ఉత్పత్తుల రూపంలో వాటిని వాడేది తక్కువే అంటున్నారు ఆయుర్వేద నిపుణులు.

జామలో తొక్కే లెక్క..

కొంత మంది జామకాయలను తొక్కతీసి ఆరగిస్తారు. కానీ సి విటమిన్‌కు అసలైన వనరు అ తొక్కే అంటున్నారు ఆరోగ్యనిపుణులు. ఈ విటమిన్ మధ్యలో ఉండే గుజ్జుల్లో చాలా తక్కువగా ఉంటుంది. పండులో కన్నా సి విటమిన్ పచ్చికాయలోనే ఎక్కువగా ఉంటుంది. కాయల్ని ఎండబెట్టి పొడి చేసిన దాంట్లో సి విటమిన్ నిలువ మరింత ఎక్కువట! మరి పెద్దదీ చిన్నదీ కాకుండా మధ్యస్థంగా ఉండే జామకాయలో 165 మి.గ్రా. సి.విటమిన్ ఉంటే ఓ కమలా లేదా నారింజలో ఉండేది 69 మి.గ్రా. మాత్రమే ఉంటుంది. జామ గింజల్లో 14 శాతం సువాసన భరితమైన నూనె, 15శాతం ప్రొటీన్,13 శాతం పిండి పదార్థాలు ఉంటాయంటున్నారు వైద్య, ఆరోగ్య నిపుణులు.

వివిధ రూపాల్లో వాడకం

ఉడికించిన జామను క్యాండీలు, జెల్లీలు, జామ్, జ్యూస్ తయారీలోను వాడుతారు. ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో జామ పండ్ల తోను, ఆకులతోనూ టీ కూడా చేస్తారు. ఈజిప్టులో జామ జ్యూస్ ఎంతో పాపులర్ అట! జామ గింజలతో కూడిన గుజ్జును తీసేసి చిప్పలుగా కోసిన ముక్కలను నిల్వ చేస్తారు. వెస్టిండియన్లు అ నిల్వ ముక్కలను ఇతర కూరల్లో కలిపి వండుతారు. (లేదా చీజ్ అద్దుకుని తింటారు). హవాయి వాసులయితే జ్యూస్, ఐస్‌క్రీములు, సలాడ్లు, మిల్క్ షెక్‌లు, ఇతర పుడ్డింగ్స్‌లో జామను ఎక్కువగా వాడతారు. కార్న్‌మీల్‌లో కలిపి ఫ్లేక్స్‌లా తయారు చేసి బ్రేక్ ఫాస్ట్‌లో తినడం దక్షిణాఫ్రికన్ల అలవాటు.



జామాకు పక్కా..

వైద్య పరంగా జామాకుకు ఎంతో ప్రాధాన్యం ఉందని తేలింది. మోతాదుకు మించి జామకాయల్ని తినేసి అజీర్తితో బాధపడేవారికి జామాకే మందట. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ జామ ఆకును నమిలితే షుగర్ కంట్రోల్‌లో ఉంటుందని ఇటీవల కొన్ని పరిశోధనలు చెప్తున్నాయి. నూరిన ఆకుల్ని పుండ్లకీ, కీళ్ల నొప్పులకు రాస్తే త్వరగా కాకపోయినా క్రమక్రమంగా తగ్గుతాయట. జామాకుతో భయంకరమైన పంటి నొప్పి ఇట్టే తగ్గుతుందట. పన్ను నొప్పి చేస్తే ఓ ఆకు కోసి పరపరా నమిలివేయడమే తరువాయి అంటున్నారు ఆయుర్వేద వైద్యులు. ఈ ఆకుల డికాక్షిన్ తాగితే దగ్గు, గొంతునొప్పులు, వాంతులు కూడా తగ్గుతాయని అంటున్నారు. కలరా, డయేరియాతో బాధపడే రోగులకు జామాకుల డికాక్షిన్ మంచిదే. చర్మవ్యాధులకు ఈ ఆకు ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు.

జామ పండులోని పోషకాలు (వంద గ్రాముల్లో..)

క్యాలరీలు	- 36-60
పీచు	- 2.8-5.5 గ్రాములు.
ప్రొటీన్	- 1 గ్రా॥.
కొవ్వులు	- 0.1-05 గ్రా.
పిండి పదార్థాలు	- 9.5 -10గ్రా.
కాల్షియం	- 9.1-0.7 మి.గ్రా,
కెరోటిన్	- 200- 400 ఔ.యు.
నియాసిన్	- 0.6- 1.068 మి.గ్రా.
సి.విటమిన్	- 50 మి. గ్రా.

జామ.. ఆరోగ్యానికి ధీమా..



జామ పండు ఆరోగ్యానికి ధీమానిస్తుంది. ప్రకృతిలో ఉసిరి తర్వాత ఏ పండులో లేనంత సి విటమిన్ ఈ జామ పండులోనే లభ్యమవుతుంది. కొలెస్ట్రాల్, సోడియంలు అసలే లేని ఈ పండులో శరీరానికి అవసరమైన పీచు చాలా ఎక్కువ లభిస్తుంది. సి- విటమిన్లు శరీరంలో హృదయ స్పందనను నిలకడగా ఉంచడంతో పాటు వ్యర్థాల్ని తొలగించడంలో మూత్రపిండాలకు సాయం చేస్తాయి. శరీరంలో అంతర్గత శత్రువులైన ఫ్రీ- రాడికల్స్‌తోనూ పోరాడుతాయి.

- మధు గురూజీ, ఆరోగ్య, ఆయుర్వేద నిపుణులు


శివ్వంపేట : గుండ్లపల్లి శివారులో ఇసుక తవ్వకాలతో ఏర్పడిన గుంతలు


చిన్నశంకరంపేట : పొలాల మధ్య ప్రమాదకరంగా మారిన ఇసుక గుంతలు


శివ్వంపేటలో...

ఇసుకాసురులు

- జిల్లాలో జోరుగా ఇసుక అక్రమ దందా
- మట్టి తవ్వకాలకు అడ్డూఅదుపు లేదు..
- అడిగే నాథుడు లేడు.. పట్టించుకున్నవారు లేరు..
- ఏదైనా ఓ చోట అడ్డుకుంటే వ్యాపారుల దాడులు
- గుట్టలు తెప్పలుగా ఇసుక డంపులు
- ట్రాక్టర్లు, లారీలతో ఇసుక అక్రమ రవాణా
- పట్టణాలకు తరలిస్తూ లాభార్జన
- నిద్రమత్తులో అధికారులు... దర్జాగా వ్యాపారుల దందా
- ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజల ఆరోపణ
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్న ఇసుకాసురులు
- ఇప్పటికైనా స్పందించాలని జిల్లాప్రజల వేడుకోలు

చందంపేట, ఖాజాపూర్‌లో యథేచ్ఛగా ఇసుక దందా...


చిన్నశంకరంపేట : మండలంలోని వివిధ గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారులు రాత్రి సమయంలో ట్రాక్టర్లతో గుట్టుచప్పుడు ఇసుకను తరలిస్తున్నారు. వాల్టాచట్టానికి తూట్లు పొడుస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం విడ్డూరం. ఇసుకను ఇతర మండలాలకు తరలిస్తున్న అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలు అన్నట్లు సాగుతున్నది. మండలంలోని చందంపేట గ్రామ శివారులోని పంట పొలాల మధ్య నుంచి రాత్రి వేళల్లో చేగుంట, నార్సింగి మండలాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఖాజాపూర్ అటవీ ప్రాంతం నుంచి సైతం రామాయంపేట, మెదక్, నార్సింగి మండలాలకు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం : తహసీల్దార్ సహదేవ్



రాత్రి సమయాల్లో ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాం. ఇసుకను అక్రమంగా తరలిస్తే వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేస్తాం. మండలంలోని వివిధ గ్రామాల్లో వీఆర్‌ఏలచే ప్రత్యేక నిఘా పెట్టి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటాం.


మెదక్ రూరల్ : మక్త భూపతిపూర్ గ్రామ శివారులో డంపు చేసిన ఇసుక


మెదక్ రూరల్ : మల్కాపూర్ తండాశివారులో గుట్టల్లో గుట్టుగా డంపు చేసిన ఇసుక

మల్కాపూర్ తండాలో గుట్టలుగా డంపులు...

మెదక్ రూరల్ : ఇసుకాసురులు గుట్టుగా గుట్టలుగా ఇసుక డంపు చేస్తున్నారు. చెరువులు, వాగుల నుంచి జోరుగా ఇసుక అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ అదాయానికి గండి కొడుతున్నారు. రాత్రి వేళల్లో డంపు చేసిన ఇసుకను లారీల్లో పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇటీవల మెదక్ మండలం రాయిన్‌పల్లి పంచాయతీ మల్కాపూర్ తండాలో ఫారెస్టు ప్రాంత శివారులో సుమారు 4 డంపులు ఇసుక నిల్వ చేశారు. ఇదంతా రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో జరుగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారులకు రైతులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నిత్యం వందలాది ట్రాక్టర్లలో మల్కాపూర తండాలో గుట్టుచప్పుడు కాకుండా ఇసుక డంపులు చేస్తున్నారు.

ఇష్టారాజ్యంగా గుండ్లపల్లిలో తవ్వకాలు...

శివ్వంపేట : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇసుక వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతున్నది. మండలంలోని గుండ్లపల్లి గ్రామ శివారు వాగులో రాత్రి సమయంలో మట్టి నుంచి ఇసుక ఫిల్టర్ చేసి ట్రాక్టర్లపై తరలిస్తున్నారు. ఇసుక తయారీకి కావాల్సిన దుబ్బ మట్టి ఈ ప్రాంతంలో అధికంగా లభిస్తుండడంతో ఇసుకాసురులకు వరమైంది. అయితే పగటి వేళల్లో అడ్డంకులు వస్తాయని రాత్రి పూట దందా సాగిస్తూ లక్షలాది రూపాయలు గడిస్తున్నారు. అయితే ఇసుక వాహనాల రాకపోకల కోసం వాగుల నుంచి మట్టి రోడ్డును సైతం నిర్మించారని గుండ్లపల్లి గ్రామస్తులు తెలిపారు. ఇటీవల గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో మట్టి తవ్వకాలు జరుపవద్దని తహసీల్దార్ యూనుస్ ఆదేశాలు జారీ చేయగా వీఆర్‌ఏలు పర్యవేక్షిస్తున్నారు. గ్రామ మస్కూరులు కాపలా ఉండగా తూప్రాన్ మండలం ఫౌండాలపల్లి గ్రామానికి చెందిన ఓ నాయకుడు, అతడి అనుచరులు మట్టి తవ్వకాలు జరుపుతుండడంతో వీఆర్‌ఏలు తిరుమలరావు, నర్సింహులు అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయిన సర్పంచ్ మనుషులు గ్రామ సేవకులపై దాడులు చేశారు. దీనిపై అధికారులు కేసు నమోదు చేసినప్పటికీ ఫలితం శూన్యమే అయ్యింది.


చిన్నశంకరంపేట : పంట పొలాల మధ్య ఏర్పడిన ఇసుక గుంతలు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00

విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్

SVC దేవి - జనగాం

SVC రామకృష్ణ - షాద్‌నగర్

SVC నటరాజ్ - నల్గొండ

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM	Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45	ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50				GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
				ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

నర్సాపూర్

ntnews.com ntmedak.com

'నిరంతర కరంట్.. చారిత్రాత్మకం'

కౌడిపల్లి: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇవ్వడం దేశ చరిత్రలో లిఖించదగ్గ విషయమని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కౌడిపల్లిలోని మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్యాంక్‌బండ్ కట్ట లోపలి వైపు జరుగుతున్న సీసీ నిర్మాణం, కట్టపై నుంచి గ్రామానికి వెళ్లే రోడ్డు బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ 24 గంటల నిరంతర విద్యుత్ అందజేస్తున్నారని పేర్కొన్నారు. కౌడిపల్లి మినీట్యాంక్‌బండ్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. మంజీరా నది తీరాన చెక్ డ్యాంలను నిర్మించి మండలంలోని అన్ని గ్రామాల్లో గల చెరువులు, కుంటలను నింపేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీశైలం, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కాలేరు శివాంజనేయులు, వైస్ ఎంపీపీ సున్నం సతీశ్, ఐబీ ఏఈ నాగరాజు, వీఆర్‌వో సోమరాజు, నాయకులు శ్యాంసుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


మినీట్యాంక్ బండ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

బాధిత కుటుంబాలకు పరామర్శ

రాజిపేట సర్పంచ్ మహ్మద్ మహ్మూద్‌పాషా తండ్రి ఖాజా మియా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తెల్లవారుజామున కన్నుమూశారు. మంగళవారం గ్రామంలో సర్పంచ్ పాషాను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా కౌడిపల్లిలోని ముదిరాజ్ సంఘానికి చెందిన బర్ల కృష్ణ మూత్రపిండాల వ్యాధితో మంగళవారం మృతిచెందాడు. అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ వైస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సున్నం సతీశ్, మాజీ జడ్పీటీసీ సార రామాగౌడ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కాలేరు శివాంజనేయులు, మహ్మద్‌నగర్ సొసైటీ వైస్ చైర్మన్ బొడ్ల నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లపోచమ్మ ఆలయ నూతన క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తునికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తునికి ఆలయ కమిటీ చైర్మన్ చల్ల మల్లేశం, ధర్మకర్తలు నారాయణరెడ్డి, సంజీవులు, లింగంగౌడ్, చంద్రం కృష్ణాగౌడ్, ఉమానరహరి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సార రామాగౌడ్ పాల్గొన్నారు.

చిల్డ్రన్ పార్కు చుట్టూ సీసీ రోడ్డు


సీఎంఆర్‌ఎఫ్ చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్, నమస్తే తెలంగాణ: రూ.30 లక్షలతో నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్‌పార్కు చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్ ఎంపీపీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. యూసుఫ్ బీ రూ.60 వేలు, సయ్యద్‌ఖలీల్‌కు రూ.60 వేలు, కీర్తికి రూ.8 వేల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే క్వార్టర్‌లో ఫ్లోరింగ్ కోసం రూ.10 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శేఖర్, పట్టణాధ్యక్షుడు భిక్షపతి, నాయకులు మల్లేశ్‌యాదవ్, రాకేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రక్షాళన రికార్డులను భద్రపర్చాలి


తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వీఆర్వోలు

కొల్చారం: భూరికార్డుల ప్రక్షాళనలో సరిచేసిన ప్రతి రికార్డును భద్రంగా ఉంచాలని కొల్చారం తహసీల్దార్ జి.రమేశ్ వీఆర్వోలకు సూచించారు. తహసీల్దార్ చాంబర్‌లో వీఆర్వోలు మంగళవారం తహసీల్దార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మూడు నెలలుగా అందరం సమష్టి బాధ్యతతో రికార్డుల ప్రక్షాళనలో కష్టపడ్డామన్నారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నయబ్ తహసీల్దార్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ నర్సింగ్‌రావు, వీఆర్వోలు బాలయ్య, గోపాల్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నాగులపల్లిలో ఫైర్ క్యాంప్


ఫైర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులు

నర్సాపూర్, నమస్తే తెలంగాణ: నర్సాపూర్ మండలం మూసాపేటలో సోమవారం రాత్రి పట్టణానికి చెందిన డాన్‌బాస్కో హైస్కూల్ ఆధ్వర్యంలో ఫైర్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్నం జంగమ్మ, పాఠశాల డైరెక్టర్లు నర్సిరెడ్డి, స్వరూప్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయులు మల్లేశ్, సుమిత్ర, శ్రీలత, పారిజాతం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆరోగ్య రికార్డులు తప్పనిసరి

చిలిపిచెడ్: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతినెల తప్పనిసరిగా పిల్లల ఆరోగ్య వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. మంగళవారం చిలిపిచెడ్ అంగన్‌వాడీ-2 ఆవరణలో అంగన్‌వాడీ టీచర్లతో ఏర్పాటు చేసిన సెక్టార్ సమావేశంలో ఆమె మాట్లాడారు. నిర్దేశిత రిజిస్టర్‌లో ప్రతినెల పిల్లల ఎత్తు, బరువు, ఆరోగ్య పరిస్థితి నమోదు చేయాలన్నారు.

ఘనంగా మల్లన్న జాతర

నర్సాపూర్, నమస్తే తెలంగాణ: నర్సాపూర్ మండలం గొల్లపల్లిలో కేతకీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్షిక ఉత్సవాలు కనులపండుగగా జరుగుతున్నాయి. మంగళవారం పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, నర్సాపూర్ సర్పంచ్ వెంకటరమణారావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు హరిప్రసాదశర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు అశోక్‌గౌడ్, మల్లేశ్‌యాదవ్, మండలాధ్యక్షుడు శేఖర్, పట్టణాధ్యక్షుడు భిక్షపతి, నాయకులు రాకేశ్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, ఆంజనేయులుగౌడ్, సత్యంగౌడ్, మల్లేశ్, నర్సింలు, రాజేశ్, పూజారి ఒగ్గు బక్కయ్య, నాయకులు నవీన్‌గౌడ్, కిరణ్‌గౌడ్, ఉదయ్‌గౌడ్, రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.


ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

పశువులకు గాలికుంటు టీకాలు

నర్సాపూర్ రూరల్: గాలికుంటు టీకాలను పశువులకు తప్పకుండా వేయించాలని మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ రైతులకు సూచించారు. రాంచంద్రాపురంలో మంగళవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ పశువులకు సోకే గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పెద్దచింతకుంట, చిన్నచింతకుంట, మూసాపేట, రుస్తుంపేట్, రాంచంద్రాపూర్ గ్రామాల్లో 2518 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం జనవరి 13 వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవో కృష్ణమూర్తి, జానయ్య, సిబ్బంది చెన్నయ్య, కీర్తి, వెంకటేశ్, రైతులు పాల్గొన్నారు.


నర్సాపూర్ రూరల్: టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

చిలిపిచెడ్: సీజనల్ వ్యాధుల నివారణకు పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్నట్లు చిట్కుల్ ఇన్‌చార్జి పశువైద్యాధికారి బి.వీరారెడ్డి అన్నారు. మంగళవారం చండూర్‌లో పశువులకు గాలికుంటు టీకాల వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ రాజు, గోపాల మిత్ర సిబ్బంది దశరథ్, శంకర్, ఎస్‌వో అరవింద్‌చారి, రైతులు పాల్గొన్నారు.

రేపు ప్రజాదర్బార్

కొల్చారం: మండలంలో ఉపాధి హామీ పథకం కింద 1. 9. 2016 నుంచి 30. 9. 2017 వరకు చేపట్టిన పనులకు సంబంధించి ఈనెల 4న ఉదయం 10.30కి ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వామనరావు తెలిపారు. 16 గ్రామ పంచాయతీల్లో జరిగిన రూ.4.50 కోట్ల విలువైన పనులకు సంబంధించిన రికార్డులను సామాజిక తనిఖీ బృందాలు గత నెల 30, 31 తేదీల్లో గ్రామసభలు నిర్వహించి పరిశీలించాయి.

చట్టాలపై ప్రజలకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ పెంటయ్య

కొల్చారం: వరిగుంతంలో దొంగతనాలు, బాల్య వివాహాలపై ఎస్‌ఐ పెంటయ్య మంగళవారం అవగాహన కల్పించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ఎస్పీ చందనదీప్తి ఆదేశాల మేరకు పోలీసులు ప్రజలతో మమేకమయ్యే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో రాత్రి పూట పల్లెనిద్ర చేసిన ఎస్‌ఐ పెంటయ్య తన సిబ్బందితో వరిగుంతంలో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరుడి లక్ష్మయ్య, పోలీసు సిబ్బంది మహేందర్, అశ్వక్, లక్ష్మాగౌడ్, నర్సింలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఆగ్రహం


ఇసుక అక్రమ రవాణాపై నిలదీస్తున్న గ్రామస్తులు

కొల్చారం: పైతర గ్రామసభలో ఇసుక అక్రమ రవాణాపై అధికారుల తీరు పట్ల గ్రామస్తులు ఆగ్రహంవ్యక్తం చేశారు. సర్పంచ్ సునంద భానుప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ మంగళవారం జరిగింది. కొంతమంది రైతులు లేచి మంజీరా నది నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తుండడంతో భూగర్భ జలాలు తగ్గిపోతాయని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్యాముల్‌రెడ్డి ఇసుక అనుమతి రెవెన్యూ పరిధిలోని అంశమని, తమకు సంబంధం లేదని సమాధానమిచ్చారు. మండలంలో మరుగుదొడ్ల నిర్మాణాలకు మాత్రమే అనుమతి ఉంటే ఇసుకను ఇవ్వాలన్నారు. తుక్కాపూర్, పైతర గ్రామ పరిధిలో ఉన్న పాయింట్ల నుంచి ఇష్టారాజ్యంగా ఇసుక ఇతర మండలాలకు తరలిపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పోగొట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.

వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.

మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.

సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.

కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.

తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి

ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకోనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.

మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

ఇసుకతరలిస్తున్న ఆటోలు సీజ్



సీజ్ చేసిన ఆటోలు ఇవే

మెదక్ రూరల్: రాత్రి వేళలో అక్రమార్కులు ఇసుక దందా కొనసాగిస్తున్నారు.అధికారుల తెలియకుండ యథేచ్ఛగా ఇసుక దోపిడికి పాల్పడుతున్నారని పోలీసులు ఆలస్యంగా తెలుసుకున్నారు.గత నెల క్రితం ఆటోలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారు.గ్రామానికి చెందిన కొందరు యువకులు సమాచారం అందించడంతో మంగళవారం 3 ఆటోలను పట్టుకొని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.బోల్లారంమత్తడి గ్రామపంచాయతీకి చెందిన రూప్‌సింగ్, విఠల్, పెంట్యా, రమేశ్‌లు ఎలాంటి అనుమతులు లేకుండ ఆటోలో ఇసుక తరలిస్తుండగా పట్టుకోని ఆటోలను సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేశామని ఎస్ఐ లింబాద్రి పేర్కొన్నారు మెదక్ మండలం రాయిన్‌పల్లి గ్రామాపంచాయతీ అవుసుల పల్లి, ఖాజీపల్లి, పాతూర్, ర్యాలమడుగు గ్రామలల్లో ఎలాంటి అనుమతులు పొందకుండా ఇసుక అక్రమంగా రవాణ చేస్తున్న అధికారులు పట్టించు కోవడంలేదని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా వైద్యుల నిరసన

గజ్వేల్‌టౌన్: ప్రస్తుతం అమలులో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్‌ఎంసీ) బిల్లుకు వ్యతిరేఖంగా ఐఎంఏ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా బ్లాక్‌డే నిరసన కార్యక్రమాన్ని నిర్వహించగా అందులో భాగంగా గజ్వేల్ పట్టణానికి చెందిన వైద్యులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని వైద్యులు దవాఖానలకు ఉదయం నుంచి మూసి వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు నరేష్‌బాబు, ఐఎంఏ గజ్వేల్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.పెంటాచారిలు మాట్లాడుతూ కొత్త బిల్లు వల్ల వృత్తిపై అవగాహన లేని వారు వైద్యరంగంలో యజమాయిషీ చేసే అధికారం లభిస్తుందన్నారు. దీంతో వైద్య వృత్తి మరింత వ్యాపారంగా మారుతుందని అందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లుపై మరోసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి లింగం, వైద్యులు చంద్రారెడ్డి, వాసవాచారి, మల్లయ్య, నాగమున్నెయ్య, రాజ్‌కుమార్, సాయినాథ్‌రెడ్డి, సాయి, శ్రీధర్, సురేశ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

గజ్వేల్‌టౌన్: సావిత్రిబాయి పూలే జయంతిని జనవరి 3న ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు చిప్పల యాదగిరిలు కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ ప్ర ముఖ సంఘ సంస్కర్తలలో అత్యంత గొప్ప వారు సావిత్రిబాయి పూలేనని కొనియాడారు. బ్రిటీష్ పాలనలో నాటి ప్రజల స్థితిగతులు, విద్య, సాంఘీక దురాచారాలు, సతీసహగమనం, బాల్య వివాహాలు పూలేను కదిలించి సమాజాన్ని మార్చాలనే దృఢ సంకల్పంతో సావిత్రిబాయి పూలే చదువు నేర్చుకొని దళిత, బడుల, బలహీన వర్గాల పిల్లలకు చదువును నేర్పిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పు రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం

గజ్వేల్‌టౌన్: ప్రతి రోజు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్న సందర్భంగా సాయంత్రం సమయంలో ఆలస్యం జరుగుతుండడంతో భారీనీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశానుసారం నేటి నుంచి 50రోజుల పాటు విద్యార్థులకు అల్పాహారంను అందిస్తున్నారు. మండల పరిధిలోని అహ్మదీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం సాయంత్రం అల్పాహారాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీమొద్దీన్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కరీమొద్దీన్ మాట్లాడుతూ వందశాతం పది ఫలితాలే లక్ష్యంగా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తునానమని, లక్ష్యానికి చేరుకునే విధంగా ఉపాధ్యాయులను కృషి చేస్తూ నిరంతరం ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం వందశాతం ఫలితాలు సాధిస్తామన్నారు. నేటి నుంచి ప్రారంభించిన అల్పాహారాన్ని 50రోజుల పాటు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కనకయ్య, పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించి హెల్త్‌కార్డులు పంపిణీ చేయాలి

తూప్రాన్, నమస్తేతెలంగాణ : ప్రభుత్వం తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఆరోగ్య బీమా కార్డులు పంపిణీ చేయాలని ఐకేపీ సిబ్బంది కోరారు.కరీంనగర్ జిల్లాలో ఐకేపీలో పని చేస్తూ మృతి చెందిన అనిత ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు. తూప్రాన్ మండల కేంద్రంలో గల ఐకేపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మట్లాడుతూ ఆరోగ్య శాఖలో పని చేస్తున్నా కూడా నాణ్యమైన వైద్యం చేసుకునేందుకు ఆర్థిక పరిస్థితిలేక అనిత మృతి చెందిందని అన్నారు. ఐకేపీ సిబ్బంది అందరికి హెల్త్ కార్డులు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

మర్పడ్గ ఆలయంలో ఆర్ద్రా మహోత్సవం

కొండపాక: మండల పరిధిలోని మర్పడ్గ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో మంగళవారం ఆర్ద్రామహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం 8గంటలకు గణపతిపూజ, స్వస్తివాచనంతో కార్యక్రమం ప్రారంభించారు. నవగ్రహా, నక్షత్ర దిక్పాలక స్థాపన రుద్ర కలుశ స్థాపన చేశారు.

యువజన సంఘాలను మరింత బలోపేతం చేయాలి

మెదక్ రూరల్: జిల్లాలోని యువజన సంఘాలను మరింత బలోపేతం చేస్తామని యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు సాయిబాబ పేర్కొన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ వివిధ మండలాల్లో యువజన సంఘాలు బలోపేతం చేసేందుకే మండల అధ్యక్షులను, ప్రధానకార్యదర్శులను ఎన్నుకోవడం జరుగుతుదని అన్నారు.ప్రభుత్వం పథకాలపై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలన్నారు.అనంతరం నేడు యువజన సంఘాల రాష్ట్ర కార్యవర్గ సభ్యడు నర్సింహచారి రానున్నట్లు యువజన సంఘాల సభ్యులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

ప్రారంభమైన శివదీక్షలు

పెద్దశంకరంపేట:మండలంలో శివదీక్షలు ప్రారంభమయ్యాయి.గత రెండు రోజలనుండి శివ భక్తులు అధిక సంఖ్యలో శివమాలాధారణ వేస్తున్నారు. పెద్దశంకరంపేటలోని శ్రీ వితలేశ్వరాలయంతో పాటు కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో గురుస్వాములు భాస్కర్,సంగప్పలు మాలాధారణ చేపట్టారు.

శ్మశానవాటికలో
పర్మిట్‌రూంపై మండిపాటు


శ్మశానవాటికను పరిశీలిస్తున్న సర్పంచ్, పాలకవర్గం సభ్యులు

తూప్రాన్, నమస్తేతెలంగాణ: తూప్రాన్‌లోని పిట్ట లచ్చిస్థలం అని పిలువబడే శ్మశానవాటికను పక్కనే ఉన్న మద్యం షాపు నిర్వాహకులు పర్మిట్ రూంగా మార్చి మద్యం సేవింపజేయడంపై గ్రామ పంచాయతీ పాలకవర్గం మండిపడింది. మంగళవారం స్థలాన్ని సందర్శించి మద్యం షాపు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్మశానవాటికలో ఎలా మద్యం సేవిస్తున్నారని ప్రశ్నించారు. మద్యం షాపు శ్మశాన వాటికకు మధ్యలో ఉన్న అడ్డుగోడను ఎందుకు తొలగించారని దాన్ని యదావిధిగా వెంటనే నిర్మించాలని హెచ్చరించారు. లేకపోతే గ్రామ పంచాయతీ అనుమతులు రద్దు చేస్తామని వెల్లడించారు. సర్పంచ్ శివమ్మ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు వార్డు సభ్యులు శ్మశానవాటికను సందర్శించిన వారిలో ఉన్నారు.

ఆత్మరక్షణపై పెరుగుతున్న ఆసక్తి

రామాయంపేట రూరల్: రామాయంపేటలో విద్యార్థులతో పాటు యువకులు ఆత్మరక్షణ విద్యపై ఆసక్తి పెంచుకుంటున్నారు. కోనాపూర్, డి ధర్మారం, రాయిలాపూర్, ఝాన్సీలింగాపూర్, అక్కన్నపేట, కోనాపూర్, రాయిలాపూర్ తదితర గ్రామాల్లో యువకులు, విద్యార్థులు ఈ విద్యను నేర్చుకుంటున్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

చేగుంట: ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చేగుంట ఎంపీపీ అల్లిరమ అన్నారు. మంగళవారం చేగుంట,నార్సింగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ అల్లిరమ మాట్లాడుతూ సాధించుకున్న రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట,నార్సింగి పీహెచ్‌సీ డాక్టర్లు వినయ్,సౌమ్య,తూప్రాన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయం సిబ్బంది అనిత,సీహెచ్‌వో లక్ష్మి,హెచ్‌ఈఓ శ్రీనివాస్, బాలనర్సింహులు, రఘురాం, పగడయ్య,నర్సింహులు ఆశా కార్యకర్తలు వైద్యసిబ్బంది ఉన్నారు.

వందశాతం మరుగుదొడ్లు పూర్తి కావాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో అనిల్‌కుమార్

చేగుంట: వందశాతం మరుగుదొడ్లు పూర్తి కావాలని చేగుంట ఎంపీడీవో అనిల్‌కుమార్ పేర్కొన్నారు. చేగుంట,నార్సింగితో పాటు పలు గ్రామాల్లో మంగళవారం గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అనిల్‌కుమార్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్లు పూర్తికావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఈవో భిక్షపతి, నార్సింగిలో ఈవో పద్మ,సర్పంచ్ దాలె అంజమ్మ వివిధగ్రామాలకు చెందిన సర్పంచులు,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

14న మదర్సాలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామాయంపేట: నిజాంపేటలోని మదర్సాలో ఈనెల 14న పూర్వ విద్యార్థుల సమ్మేళ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మదర్సా ఉర్దూ పాఠశాల కరస్పాండెంట్ జనాబ్ అన్వర్ సాహెబ్ తెలిపాడు.మంగళవారం మదర్సాలో పూర్వ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. పాఠశాల స్థాపించి 25 ఏండ్లు పూర్తి చేసుకుందన్నారు. ఇక్కడ విద్యను పూర్తి చేసుకున్న వారు కామారెడ్డి,నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి,సిద్దిపేట, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఉన్నారన్నారు.ఈనెల 14న జరిగే సిల్వర్ జూబ్లీ ఇయర్‌కు రానున్నారని తెలిపాడు. ఈ సమ్మేళనానికి బెంగుళూరుకు చెందిన మదర్సా నిర్వాహకులు మౌలానా ముజబుల్ సాహెల్‌లు రానున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులందరూ ఒకరోజు ముందుగానే చేరుకోవాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ కృషి


డిప్యూటీ స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

రామాయంపేట: రామాయంపేట మండల అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి కృషి ఎప్పుడు కూడా ఉంటుందని మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ చంద్రపు రమేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దంతేపల్లి,పర్వతాపూర్, లక్ష్మాపూర్, కాట్రియాల,తొనిగండ్ల తదితర గ్రామాల రైతులతో కలిసి ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీల తో హైదరాబాద్‌లో ఉన్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి స్వగృహానికి తరలివెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఐదు గ్రామాల అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ సుముఖంగా ఉన్నారన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు వేసిన ఘనత మనప్రభుత్వానికే దక్కిందన్నారు. త్వరలోనే ఐదు గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లు,సీసీ రోడ్లు,మరుగుదొడ్లు తదితర పనులకు ఆమోదం తెలిపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీలు, ముఖ్య కార్యకర్తలు ఏఎంసీ డైరెక్టర్లు సుభాష్ నాయక్,సాయిరెడ్డి,శ్రీశైలం రెడ్డి,భిక్షపతి,గొల్ల నారాయణ, దేవేందర్, కొప్పుల శివరాములు,కంది వెంకట్‌రెడ్డి ,శ్యామయ్య ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప పూజలు


పూజలు చేస్తున్న గురుస్వాములు


వెల్దుర్తిలో

రామాయంపేట: రామాయంపేటలోని అయ్యప్ప ఆలయంలో మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలో బాసం శ్రీనివాస్, మద్దెల రమేశ్ స్వాములు పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. గురుస్వామి మండల వైస్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్,కామని శంకరయ్య నేతృత్వంలో యజ్ఞహోమాలను చేపట్టారు.అనంతరం ఆలయ సన్నిధిలో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

గురుస్వామి శంకరయ్యకు ఘన సన్మానం

అయ్యప్ప మాలధారుడిగా 18 ఏండ్లు పూర్తి చేసుకున్న రామాయంపేట ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడు మాలధా రు అయిన గురుస్వామి కాముని శంకరయ్యను మంగళవారం ఆర్యవైశ్య యువత ధర్మశాస్త్ర సం ఘం ఆధ్వర్యంలో ఘనం గా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తోట గగన్,కొత్త శ్రీనివాస్,చంద్రశేఖర్,శివ,చౌల్లేటి సంతోశ్,పబ్బ చంద్రం,తోట రాధాకిషన్,యాద నాగరాజు తదితరులున్నారు.

వెల్దుర్తి: అయ్యప్ప మాల ధరించిన శ్రీనివాస్‌గుప్త ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్ప మహాపడిపూజను కనుల పండువగా నిర్వహించారు. వెల్దుర్తికి చెందిన కోమిరిశెట్టి శ్రీనివాస్‌గుప్త ,కుకునూర్ పంచాయతీ బస్వాపూర్ మల్లన్నగుట్ట వద్ద మహాపడిపూజను నిర్వహించారు. తహసీల్దార్ రాజేశ్వరావు, డిప్యూటీ తహసీల్దార్ మాలతితో పాటు పలువురు భక్తులు పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

అన్నదానం


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ యశ్వంత్‌రావు

తూప్రాన్,నమస్తేతెలంగాణ / మనోహరాబాద్: మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో గల శ్రీశ్రీశ్రీ ఆనందగిరి మహరాజ్ ఆశ్రమం ఆవరణలో గల దత్తాత్రేయ స్వామి ఆలయం వద్ద పౌర్ణమి రోజును పురస్కరించుకొని ఆశ్రమ భక్తులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్థానిక వైద్యులు భిక్షపతి సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ సొసైటీ చైర్మన్ యశ్వంత్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక భక్తులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీరబోయిన గోపాల్, టీఆర్‌ఎస్ నాయకులు పురం గిరిధర్, శ్యాం,ప్రభాకర్ గుప్తా, నాగేశ్‌గుప్తా, టీవీరావు, వీరబోయిన వెంకటేశ్, కనిగిరి కృష్ణ, టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు సాగర్, సుదర్శన్, రఘురాంరెడ్డి, డీఎన్‌రాజు, ప్రేం, ఐలేశ్ యాదవ్‌లతో పాటు భక్తులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ పాస్ మిషన్లతో ఎరువులు, విత్తనాలు



వెల్దుర్తి: విత్తనాలు, ఎరువుల రాయితీలను నేరుగా రైతులకు అందించాలనే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ పాస్ విక్రయాలు మండలంలో ప్రారంభమయ్యాయి. వెల్దుర్తిలో ఉన్న రైతు ఆగ్రోస్, సహకార సంఘంతో పాటు మరో ఐదు ప్రైవేటు దుకాణాలు ఉన్నాయి. ఇందులో రైతు ఆగ్రోస్‌తో పాటు సహకార సంఘానికి ఈ పాస్ మిషన్లు రాగా రైతుల ఆధార్ నంబర్ నమోదు చేసి ఎరువులు, విత్తనాలను విక్రయాలు చేస్తున్నారు. గతంలో తయారీ కంపెనీలకు అందించే రాయితీలను ప్రస్తుతం నేరుగా రైతులకు అందిస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాయితీ పక్కదారి పట్టకుండా ఆన్‌లైన్ విక్రయాలు చేస్తుడడంతో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేదని ఏవో రాజనారాయణ తెలిపారు. ఇతర దుకాణాలకు సైతం కోడ్ ఏర్పాటు అయిందని, త్వరలోనే మిషన్లు వస్తాయని తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చేగుంట: చేగుంట శ్రీకృష్ణవేణిపాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో 292మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ డి లింగమూర్తి,గ్రామ సర్పంచ్ బెదరబోయిన నాగభూషణం తెలిపారు. పుష్పగిరి కంటి దవాఖాన రోటరి క్లబ్ మేడ్చెల్ వారి సహకారంతో ఇబ్రహీంపూర్‌లో నిర్వహించిన శిబిరంలో వైద్యులు రేష్మా,వాజిద్, రమేశ్‌లు పరీక్షలు నిర్వహించగా అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు, 96మందికి కంటి అద్దాలు అవసరమని, 38మందికి శస్త్రచికిత్సలు అవసరం ఉన్నందున్న వారిని హైదరాబాద్ దవాఖానకు పంపిచడం జరిగిందన్నారు.

తూప్రాన్ డివిజన్ రిపోర్టర్ల ఫోన్‌నంబర్లు

1. తూప్రాన్	- 9985099418
2. రామాయంపేట	- 9440020503
3. చేగుంట	- 7730058500
4. వెల్దుర్తి	- 9908558556
5.రామాయంపేటరూరల్	-9440952406
6. మనోహరాబాద్	-9010734002

వంజరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

రామాయంపేట: కేంద్ర ప్రభుత్వం వంజరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వంజరి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడుగని వెంకటేశం అన్నారు. మంగళవారం వంజరి సంఘం భవనంలో విలేకరులతో మాట్లాడారు. నేడు బుధవారం రోజున టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మాధవరెడ్డిగారి దేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా వంజరి సంఘం 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించనున్నట్లు తెలిపాడు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు


మనోహరాబాద్ : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మనోహరాబాద్ జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధ్యాయుల సామాజిక భద్రతను కాలరాస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు మహేందర్‌రెడ్డి, తూప్రాన్ మండల అధ్యక్షుడు రాఘవేందర్, మనోహరాబాద్ మండల అధ్యక్షుడు శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు, జిల్లా నాయకులు సుధాకర్, ఐలేని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు



రామాయంపేట: రామాయంపేట,నిజాంపేట మండలాల్లోని ఆలయాలలో ధనుర్మాసోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం నిజాంపేటలోని చల్మెడ శ్రీ తిరుమలనాథ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేశ్ ఆధ్వర్యంలో తిరుమలనాథ స్వామికి మంగళ హారతులు నైవేద్యాలను సమర్పించారు. రామాయంపేట లోని వెంకటేశ్వరాలయంలో నిర్వాహకులు స్వామివారి పల్లకిని ఊరేగింపు చేపట్టారు.అనంతరం వేదబ్రాహ్మణులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.


సంగాపూర్ వద్ద ఎంపిక చేసిన అటవీ స్థలం


రాశివనం

- రూ. 10 కోట్లతో అర్బన్ పార్కు ఏర్పాటు
- సీఎం కేసీఆర్ అందిస్తున్న మరోవరం
- సంగాపూర్ వద్ద 295 ఎకరాలు కేటాయింపు
- పార్కులో రాశి, నక్షత్ర, స్మృతి వనాలు..
- సైక్లింగ్ ట్రాక్, యోగా, ధ్యాన మందిరాల నిర్మాణం
- పనుల ప్రారంభం.. ఆరునెలల్లో పూర్తికి చర్యలు

గజ్వేల్ సిగలో

ఆహ్లాద నగ..!

గజ్వేల్, నమస్తే తెలంగాణ : పెరుగుతున్న గజ్వేల్ పట్టణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని.. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని, ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ మరో వరాన్ని అందించారు. ఇప్పటికే హెర్బల్ పార్కు ఏర్పాటు కాగా.. తాజాగా అర్బన్ పార్కు ఏర్పాటుకు రూ.10 కోట్ల మంజూరు చేశారు. పట్టణ సమీపంలోని సంగాపూర్ వద్ద 295ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ పార్కులో రాశి వనం, నక్షత్రవనం, స్మృతి వనంతో పాటు అటవీ ప్రాంతం కావడంతో సహజంగా ఏర్పడిన వృక్షాలు ఉంటాయి. వీటితో పాటు సైక్లింగ్ ట్రాక్‌లు, యోగా కేంద్రాలు, ధ్యానమందిరాలు నిర్మిస్తారు. పిల్లలు, పెద్దలకు ఆటస్థలాలు ఉంటాయి. ఈ పార్కు నిర్మాణానికి ఇప్పటికే ప్రణాళిక సిద్ధమగా.. సోమవారం పనులు ప్రారంభించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పార్కు పనులను ఆరు నెలల్లో పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు.

తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించాలని సంకల్పించారు. ఇప్పటికే హరితహారంలో రికార్డు స్థాయిలో మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. గజ్వేల్ ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు పార్కులు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగానే గజ్వేల్-వర్గల్ రహదారిపై సంగాపూర్ వద్ద 295 ఎకరాల్లో నిర్మిస్తున్న అర్బన్ పార్కుకు సీఎం కేసీఆర్ రూ.10 కోట్లు మంజూరు చేయగా.. అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. ఆరు నెలల క్రితమే స్థలాన్ని సేకరించగా.. ప్రస్తుతం పనులు ప్రారంభమయ్యారు. గజ్వేల్‌తో పాటు కొండపాక మండలం మర్పడ్గ గ్రామంలో మరో అర్బన్‌పార్కు కూడా మంజూరైంది.

రాశి వనం..

అర్బన్ పార్కులో రాశివనం, నక్షత్రవనం,



కొత్తగా నిర్మించనున్న రాశివనం నూతన మ్యాప్

స్మృతి వనాలు నిర్మాణమవుతాయి. రాశివనంలో 12రాశులకు సంబంధించిన చెట్లుపెంచుతారు. ఒక్కొక్క రాశికి సంబంధించిన చెట్టు, ఒక్కొక్క విభాగంలో దిక్కులకు అనుగుణంగా, రాశిఫలాల ఆధారంగా ఎంపిక చేసి పెంచుతారు. ఓవ్యక్తి తన రాశికి సంబంధించిన చెట్టును ఎంపిక చేసుకొని ఆచెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేయడమే కాకుండా సంప్రదాయ సిద్ధంగా రాశిఫలాల ఆధారంగా చేయాల్సిన కార్యక్రమాలన్ని చేసుకునే వీలుగా సౌకర్యం కల్పిస్తారు. అన్ని రాశులకు సంబంధించిన మొక్కలు, వివిధ ప్రాంతాల్లో రాశివనంలో ఉంటాయి.

నక్షత్రవనం..

వ్యక్తికి సంబంధించిన నక్షతర ఆధారంగా పూజించాల్సిన వృక్షాన్ని సదరు వ్యక్తి పూజించే వీలుగా నక్షత్ర వనాన్ని మరో ప్రాంతంలో ఏర్పాటు చేస్తారు. వీరి నక్షత్రాల ఆధారంగా గుర్తించబడిన చెట్టుకు సంబంధించిన సంప్రదాయ సిద్ధమైన అన్ని వ్యవహారాలు ఇక్కడ జరుపుకునే వీలు ఉంటుంది. వీలు కలిగినప్పుడల్లా సదరు వ్యక్తులు ఈవృక్షం దగ్గరకు వచ్చి తను చేయాల్సిన ప్రక్రియలు నిర్వహించుకునే వీలును కల్పిస్తారు. నక్షత్ర వనంను కూడా రాశివనం సమీపంలో త్వరలో నిర్మాణ పనులు చేపడతారు.

స్మృతి వనం

తమ పెద్దల జ్ఞాపకార్థం మొక్కలు నాటి వాటిని సంరక్షించే అవకాశాన్ని అర్బన్‌పార్కులోని స్మృతి వనంలో ప్రజలకు కల్పిస్తారు. ఎవరైనా తమ పెద్దల జ్ఞాపకార్థం మొక్కను నాటి సంరక్షించాలని భావిస్తే వాటికి సంబంధించిన ఏర్పాట్లను అటవీశాఖ అందుబాటులోకి తెస్తుంది. ఇందుకు సంబంధించిన కొద్దిపాటి ఛార్జిని వారి వద్ద సేకరించి స్మృతి వనాన్ని పెంచుతారు. ప్రతి ఏడాది వారి పెద్దల పేరుపైన ఆ చెట్టు వద్దకు వచ్చి గత స్మృతులను మననం చేసుకోవడంతో పాటు పెద్దలను జ్ఞాపకం చేసుకొని పలు కార్యక్రమాలు నిర్వహించుకునే వీలు కల్పిస్తారు.

పలు సౌకర్యాలు

అర్బన్ పార్కులో స్వచ్ఛమైన సాధారణ గాలిని పీల్చుకోవడంతో పాటు వ్యాయామం, ధ్యానం, యోగా, క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లను కల్పిస్తున్నారు. ఉదయం, సాయంత్రం ప్రజలు ఈ పార్కులోకి వెళ్లడానికి అవకాశం కల్పిస్తారు. నడకలతో పాటు సైక్లింగ్ ట్రాక్‌లు నిర్మిస్తారు. యోగా కేంద్రాలు, ధ్యానమందిరాలను ఏర్పాట్లు చేస్తున్నారు. పిల్లలకు ఆట స్థలం, పెద్దలకు సాహస క్రీడలకు సంబంధించిన సౌకర్యాలను అందుబాటులోకి తేస్తారు. వీటన్నింటితో పాటు పూర్తి విస్తీర్ణంలో సాధారణంగా పెరిగే మొక్కలకు ప్రాధాన్యత కల్పించి పచ్చని వనంగా దట్టమైన వృక్షాలతో న్యాచురల్ ఫారెస్టును ఏర్పాటు చేస్తారు. రహదారి వైపు ప్రహరీని సీత్రూ సిస్టమ్‌లో నిర్మిస్తారు. పెద్దగేటును కూడా ఏర్పాటు చేస్తారు. మిగతా మూడు వైపులా చైన్‌లింక్ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేస్తారు. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్లు ఇంకా పలు సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు.

గజ్వేల్‌కు మరో వరం



అర్బన్‌పార్కు పనులు ప్రారంభమయ్యాయి. ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. విస్తరిస్తున్న గజ్వేల్ పట్టణానికి ఇది ప్రాణ వాయువును అందించే గొప్ప ఆరోగ్యవనంగా మారుతున్నది. అర్బన్‌పార్కు రాష్ట్రంలోనే ఆదర్శంగా రూపు దిద్దుకునే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతున్నది. పార్కు నిర్మాణంతో పాటు నిర్వహణ బాధ్యతలు కూడా అటవీ శాఖ చేపట్టే ఆలోచనలో ఉంది. కలుషితమవుతున్న వాతావరణ పరిస్థితుల నుంచి ప్రజలకు ఉల్లాసం, ఆరోగ్యం అందించే అర్బన్‌పార్కు రాబోయే కాలంలో అత్యంత అవసరంగా మారనున్నాయి.

సీహెచ్. వెంకటరామరావు,
ఎఫ్ఆర్‌వో గజ్వేల్

యాసంగికి సింగూర్ నీరు

- నేడు ఎమ్మెల్యే బాబూమోహన్ చేతుల మీదుగా నీరు విడుదల
- ప్రాజెక్టులో 14 టీఎంసీల నీరు
- యాసంగి సాగుకు 2 టీఎంసీలు
- 90 చెరువుల్లో జలకళ
- 37వేల ఎకరాల్లో యాసంగి సాగు
- నీటి పారుదల శాఖ ఈఈ రాములు

పుల్కల్ : యాసంగికి సింగూర్ నీరు విడుదల చేయడానికి నీటి పారుదల శాఖ అధికారులు సిద్ధమైనారు. నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు సూచనల మేరకు నీటి పారుదల శాఖ అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సింగూర్ నీటిని గత యాసంగి నుంచి సాగుకు వదులుతున్నారు. అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్ బుధవారం సింగూర్ నీటిని లిఫ్టు ద్వారా కాలువలోకి వదులుతారు. ఈ మేరకు నీటి పారుదల శాఖ అధికారులు మంగళవారం లిఫ్టులకు ట్రయల్ రన్ నిర్వయించారు. దీంతో అందోల్, పుల్కల్ మండలాలల్లో 37వేల ఎకరాలల్లో రైతులు సాగు చేస్తున్నారు.

తీరిన సాగునీటి కష్టాలు...

సింగూర్ కాలువ నీటితో రైతుల సాగునీటి కష్టాలు తీరాయి. గత యాసంగిలో మంత్రి హరీశ్‌రావు సాగునీటిని విడుదల చేసిన విషయం పాఠకులకు విదితమే. గత యాసంగిలో 1.9 టీఎంసీ నీరు వాడుకుని ఇక్కడి రైతులు 40వేల ఎకరాలల్లో వరి పంటను పండించారు. వర్షాభావ కారణాల వల్ల యాసంగిలో కేవలం ఆరుతడి పంటలకే పరిమితమైన ఇక్కడి రైతులు సింగూర్ నీటితో ఏకంగా రెండు వందల వేల క్వింటాళ్ల ధాన్యాన్ని పండించి రికార్డు సృష్టించారు. తాము ఇంత ధాన్యాన్ని ఎప్పుడు పండించలేమని సాగునీటి సంబురాల్లో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు ముందు ఇక్కడి రైతులు ఆనందబాష్పాలు రాలుస్తూ చెప్పడం గమనార్హం. అదే ఊపులో వానకాలం పంటను కూడా పండించిన రైతులు యాసంగికి కూడా నార్లుపోసి నాట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారు.

92 చెరువుల్లో జలకళ ...


సింగూర్ నీటితో ఇప్పటికే అందోల్, పుల్కల్ మండలాల్లో 92 చెరువులను నీటితో నింపారు. ఈ చెరువుల్లో ఒక టీఎంసీ వరకు నీటి నిల్వ ఉందని నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. ఈ చెరువుల కింది ఆయకట్టు రైతులు రెవెన్యూ శాఖ అధికారులు తైబంది చేసిన దాని కంటే ఎక్కువ వరినాట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. చెరువుల కింద రెవెన్యూ అధికారులు కేవలం రెండు వేల ఎకరాలకే తైబంది చేస్తే రైతులు మాత్రం 10వేల ఎకరాలల్లో వరిపంట వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే నార్లు పోసిన రైతులు నాట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారు.

లిఫ్టు ద్వారా నీటిని విడుదల చేయనున్న ఎమ్మెల్యే...

బుధవారం సాగుకు సింగూర్ నీటిని అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్ విడుదల చేస్తారని నీటి పారుదల శాఖ ఈఈ రాములు తెలిపారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 14 టీఎంసీల నీరందని యాసంగికి రెండు టీఎంసీల నీటిని లిఫ్టు ద్వారా వదులుతున్నామని ఆయన తెలిపారు. ఈ నీటి విడుదలకు ఎస్ఈ పద్మారావు కూడా హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు మంగళవారం లిఫ్టులోని నాలుగు మోటార్‌లను డిప్యూటీ ఈఈ బాలగణేశ్ ట్రయల్ రన్ నిర్వయించారు.

ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి...

యాసంగి సాగుకు సింగూర్ నీటిని విడుదల చేయడానికి వస్తున్న ఎమ్మెల్యే బాబూమోహన్‌కు ఘనంగా స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టీఆర్ఎస్ అధ్యక్షులు గోవర్ధన్, ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ కార్యకర్తలకు సూచించారు.
ముందుగా ఎమ్మెల్యే శివ్వంపేట, వెండికోల్, వెంకటకిష్టాపూర్, గ్రామాలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం సింగూర్ నీటిని విడుదల చేస్తారని తెలిపారు.


ట్రయల్ రన్

సర్కారు పాఠశాలల్లో..

వైఫై సర్వీస్

- జిల్లాలో 150.. ఉన్నత పాఠశాలలు ఎంపిక
- ఉచిత సిమ్ కార్డులు.. రూటర్ల పంపిణీ
- డిజిటల్ తరగతులకు చేయూత
- త్వరలో అందుబాటులోకి..







మెదక్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలల్లో వైఫై సేవలందించాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఆధునిక విద్య అందిస్తూ, ఉపాధ్యాయులపై అదనపు పనిభారాన్ని తగ్గించే దిశగా అంతర్జాలాన్ని అందిపుచ్చుకోవాలని భావిస్తున్నది. పలు ప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాలో163 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 150 పాఠశాలలను ఎంపిక చేసింది. ఈ పాఠశాలలకు ఉచితంగా జియో సిమ్ కార్డులు, వైఫై సేవలను అందించనున్నారు. ఎంపిక చేసిన ఉన్నత పాఠశాలలకు సుమారు రూ.2 వేల విలువైన జియో సిమ్ రూటర్లను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇదివరకే మండల విద్యాశాఖాధికారులకు సిమ్‌లు అందజేసిన విద్యాశాఖ తాజాగా ఈ తరహా సేవలను ఉపాధ్యాయులకూ అందుబాటులోకి తీసుకురానుంది. వివిధ నివేదికల తయారీ, వాటికి నకళ్లు సమర్పణలో ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో బోధన అందించేందుకు డిజిటల్ తరగతుల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జియో సిమ్‌లు, రూటర్లను అందజేయనుంది.

పాఠశాలలు.. మరింత బలోపేతం

ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులన్నారు. వారికి వృత్యంతర శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతుల బోధన అందజేస్తున్నారు. జియో సిమ్‌లతో పాలనాపరంగా అధికారులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని యోచిస్తున్నారు. పాఠశాలలకు సంబంధించిన పలు అంశాలు ఇంటర్నెట్ ద్వారా నిక్షిప్తం కానున్నాయి. ఇప్పటికే పాఠశాలల్లో బోగస్ విద్యార్థుల వివరాలను అనుసంధానం చేశారు. ఆధార్ కార్డుల వివరాల నమోదులో ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంటర్నెట్ కేంద్రాల చుట్టూ తిరుగాల్సి వచ్చింది. దీంతో ప్రధానోపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. మధ్యాహ్న భోజనం, తదితర వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపడంలో ఎన్నో సమస్యలున్నాయని భావించి వైఫై సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. జియో సిమ్ ద్వారా పొందే ఇంటర్నెట్ డిజిటల్ బోధనకు సులువుగా ఉంటుందని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు.

విద్యార్థులకు ప్రయోజనం

జిల్లాలో ఎంపిక చేసిన 150 ఉన్నత పాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వైఫైతో ప్రయోజనం చేకూరనుంది. ఇంటర్నెట్ పరికరాలు సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

డిజిటల్ తరగతులకు చేయూత

వైఫై సౌకర్యంతో డిజిటల్ సౌకర్యం గల పాఠశాలల విద్యార్థులకు మరింత ప్రయోజనం చేకూరనుంది. ప్రస్తుతం ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల సెల్‌ఫోన్ ఆధారంగా సేవలు నిర్వహిస్తున్నారు. జియో హాట్‌స్పాట్ సౌకర్యంతో ఇక నుంచి ఆధునిక విద్య అందుబాటులోకి రానుండడంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడనుంది. పాఠ్యాంశాలకు అనుగుణంగా బోధనకు అవసరమయ్యే వివరాల సేకరణకు వెసులుబాటు కలుగనుంది. అన్ని రకాల ప్రాజెక్టుల సమాచారాన్ని తెలుసుకొనే అవకాశం ఉంది. పాఠశాలల్లోని కంప్యూటర్లు ఇంటర్నెట్ సేవలు ఉపయోగించుకోవచ్చు.

త్వరలో అందుబాటులోకి..



జిల్లాలో వైఫై సౌకర్యం అందించేందుకు 150 ఉన్నత పాఠశాలలు ఎంపికయ్యాయి. విద్యార్థుల సంఖ్యను బట్టి పలు ప్రమాణాలు గల పాఠశాలలకే ఈ అవకాశం దక్కింది. త్వరలో పరికరాలు రానున్నాయి. ఈ సేవలతో డిజిటల్ తరగతులు గల పాఠశాలలకు సేవలు సులభతరం కానున్నాయి.

- మధుమోహన్, జిల్లా నోడల్ అధికారి

శుభాకాంక్షల వెల్లువ

డిప్యూటీ స్పీకర్, కలెక్టర్‌ను కలిసిన అధికారులు

మెదక్, నమస్తే తెలంగాణ: ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ ధనుంజయ్, నీటి పారుదల శాఖ ఈఈ ఏసయ్యలు మంగళవారం డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆమె స్వగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట ఆయా శాఖల అధికారులు ఉన్నారు.



డిప్యూటీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ



డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన ఈఈ ఏసయ్య



కేక్ కట్ చేస్తున్న కలెక్టర్

అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపాలి

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కలెక్టర్ భారతి హోళికేరి అధికారులకు సూచించారు. మంగళవారం జేసీ నాగేశ్, డీఆర్వో రాములు, రెవెన్యూ, మైనింగ్ ఏడీ జయరాజ్, శిశు సంక్షేమ అధికారిణి జ్యోతి పద్మ, జిల్లా సహకార అధికారి వెంకట్‌రెడ్డి, మత్స్య శాఖ ఏడీ లక్ష్మీనారాయణ, గిరిజన సంక్షేమ అధికారి కోటాజీ, బీసీ వెల్ఫేర్ అధికారి సుధాకర్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శంకర్, వైద్య, వ్యవసాయ తదితర జిల్లా అధికారులు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర కేక్‌ను కలెక్టర్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడిచిన సంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడంలో జిల్లా అధికారులు, ఉద్యోగులందరూ కృషి చేశారని కొనియాడారు. ఇదే స్ఫూర్తిని కొత్త సంవత్సరంలో సైతం కొనసాగించి జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్రభాగాన నిలుపాలన్నారు. రెవెన్యూ సిబ్బంది భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం 2018 డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు యాదగిరి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎన్జీవో నాయకులు

కలెక్టర్, జేసీకి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోలు

కలెక్టర్ భారతి హోళికేరితో పాటు జేసీ నాగేష్, డీఆర్వో రాములును మంగళవారం టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేడిశెట్టి శ్యాంరావు, దొంత నరేందర్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట టీఎన్జీవో జిల్లా నాయకులు రాజ్‌కుమార్, దుర్గయ్య, శివాజీ, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజుగౌడ్, అనురాధ, మంజులత, దత్తు, మెదక్ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు బట్టి రమేశ్, ప్రభాకర్‌శర్మ, ఫాజిల్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్..

చైర్మన్‌గా ఎర్రోల్ల శ్రీనివాస్



సిద్దిపేట కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన ఎర్రోల్ల శ్రీనివాస్‌ను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమిస్తూ సీఎం కేసీఆర్ నియామక ఉత్తర్వులపై మంగళవారం సంతకం చేశారు. ఎర్రోల్ల శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా, టీఆర్‌ఎస్వీ అధ్యక్షుడిగా పనిచేశారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావుల ఆలోచనలకు అనుగుణంగా విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. దీంతో సీఎం కేసీఆర్ ఆయనను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించారు. సామాన్య కుటుంబంలో జన్మించిన ఎర్రోల్ల శ్రీనివాస్ టీఆర్‌ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో సైనికుడిగా పనిచేస్తూ పార్టీ ఆదేశాలను ఎప్పటికప్పుడు అమలు చేస్తూ విద్యార్థి ఉద్యమం బలోపేతం చేయడంలో తనదైన పాత్ర పోషించారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాలు నడిపిన వ్యక్తిగా ఎర్రోల్ల శ్రీనివాస్‌కు పేరుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో టీఆర్‌ఎస్వీ విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేసేందుకు గ్రామస్థాయి నుంచి విద్యార్థి కమిటీలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా టీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ విధేయుడిగా పనిచేస్తున్న శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి రావడంపై విద్యార్థి నాయకులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.